## ముంపు సమస్యలను ఎదుర్కోవడానికి

# అధికారులు సిద్ధంగా ఉండాలి



రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్

2వ పేజీలో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 5, ఆగష్టు 2025 16 పేజీలు


## మొగుళ్ళపల్లి కస్తూర్బాలో

# ఫుడ్ పాయిజన్



2 లో..

- వాంతులు విరేచనాలతో 32 మందికి అస్వస్థత
- కిచిడిలో పురుగుల పర్యవసనం
- రెండు ఆసుపత్రుల్లో విద్యార్థినీలకు చికిత్స
- సివిల్ ఆస్పత్రిలో ముగ్గురి వైద్యుల పర్యవేక్షణ
- ఎమ్మెల్యే సత్యనారాయణరావు, అధికారుల పరామర్శ

చిట్యాల, ఆగస్టు 4 ప్రభాతవార్త: మొగుళ్ళపల్లి మండలం కోర్కి శాలలో నీ కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 32 మంది విద్యార్థినిలు వాంతులు విరోచనాలతో తీవ్ర స్వస్థతకు గురయ్యారు. 18 మంది విద్యార్థినిలను మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా, మిగతా 14 మంది విద్యార్థినిలను చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. సోమవారం ఉదయం విద్యార్థినిలకు కిచిడి తోపాటు టమాట పచ్చడి అల్పాహా రంగా ఇచ్చారు. అల్పాహారం వచ్చిన పురుగుల మూలంగా విద్యార్థినిలు వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయినిలు విద్యార్థినీలను ఆస్పత్రికి తరలించారు.



2వ పేజీలో...

## రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో కడియం శ్రీహరి సమీక్షా సమావేశం



## వారం రోజుల్లో ఎత్తిపోతలు ప్రారంభించాలి..

- ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీళ్లు నింపుతలేదు..
- ఎత్తిపోతలు ప్రారంభించకుంటే పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతాం
- వెంటనే పంప్ హౌజ్ మెటార్లను ఆన్ చేయాలి
- బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్

2వ పేజీలో...



కాళేశ్వరం, ప్రభాతవార్త కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌజ్ ఆవరణలోకి బీఆర్ఎస్ బృందం చేరేకుంది. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు పంపుహౌస్ సందర్శించారు. కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేయాలని, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# ముంపు సమస్యలను ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమాయత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి గ్రేటర్ వరంగల్ నగరంలోవర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షి ంచి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పుడు నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీత పై సమీక్షి స్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని, జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిం చబడే డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాల న్నారు. రాష్ట్ర స్థాయిలో 6 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అత్యవసత్యవసర పరిస్థితుల్లో ఈ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు. దీంతో పాటుగా ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు కూడా ఉపయో గించుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నగరం లోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల న్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్దం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు వచ్చే నేపథ్యంలో ముఖ్యం గా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొని ఉంటే సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షి త ప్రాంతాలకు



తరలించు కోవచ్చునని అన్నారునగరం వరద ముంపు నివారణకు తీసుకొంటున్న ముందస్తు చర్యల విషయంపై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌కు వివరించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా,, రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుండి నయీమ్ నగర్ వరకు రిటర్నింగ్ నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారుఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డిఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ స్పెషల్ సిఎస్‌ను కలిసిన బల్దియా కమిషనర్....

### మాన్ సూన్ అప్రమత్తత చర్యల నేపథ్యంలో నగర పర్యట

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్యల నేపథ్యంలో నగరంలో చేపడుతున్న చర్యలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సిఎస్‌ను కమిషనర్ కలిశారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో కడియం శ్రీహరి సమీక్షా సమావేశం

### ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 4 :

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాముఖ్యతఇస్తుందని ఇప్పుడు మన మొట్ట మొదటి ప్రాధాన్యత విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడ మేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ డిఈవో పింకేష్ కుమార్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి,పాఠశాలల పని తీరు, నిర్వహణ, పాఠశాలల లో నెలకొన్న



సమస్యలు, ఏర్పాటు చేయాల్సి న వసతులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూనియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని, తప్పనిసరిగా సిసి కెమెరాలాను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్ కేజీబీవి, మాడల్ స్కూల్స్ కి అప్రోచ్ రోడ్లను నిర్మాణం చేయాలన్నారు.అన్ని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వాటర్ హిటర్స్ ను ఏర్పాటు చేయాలని,పాఠశాల ఆవరణలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించా లన్నారు.వంట గదులను శుభ్రంగా ఉంచుకోవాలని భోజనం విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్యార్థులకు మంచి ఆహ్లాదకర వాతా వరణంలో నాణ్యమైన విద్యను అందించాలని, ప్రిన్సిపాల్స్ అందరూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు.పాఠశాలలలో సమస్యల పరిష్కారానికి ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్థా నన్నారు. ఇంకాఈ సమావేశంలో హన్మకొండ జిల్లా డిఈవో వాసంతి, ఎంఈవోలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, ఇతర విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు

# ఫుడ్ పాయిజన్..

**వాంతులు విరేచనాలతో 32 మంది విద్యార్థినీల అస్వస్థత.**

**అల్పాహారంలో (కిచిడి) లో పురుగుల పర్యవసనం...**

**రెండు ఆసుపత్రుల్లో విద్యార్థినీలకు చికిత్స**

**సివిల్ ఆస్పత్రిలో ముగ్గురి వైద్యుల పర్యవేక్షణ...**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, అధికారుల పరామర్శ.**

**కోలుకుంటున్న విద్యార్థినీలు.**

### చిట్యాల, ఆగస్టు 4 ప్రభాతవార్త:

మొగుళ్ళపల్లి మండలం కోర్కి శాలలో నీ కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 32 మంది విద్యార్థినీలు వాంతులు విరోచనాలతో తీవ్ర స్వస్థతకు గురయ్యారు. 18 మంది విద్యార్థినిలను మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా, మిగతా 14 మంది విద్యార్థినిలను చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. సోమవారం ఉదయం విద్యార్థినిలకు కిచిడి తోపాటు టమాట పచ్చడి అల్పాహా రంగా ఇచ్చారు. అల్పాహారం వచ్చిన పురుగుల మూలంగా విద్యార్థినిలు వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినీలను ఆస్పత్రికి తరలించారు. మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో అస్వస్థతకు గురైన విద్యార్థినీలను తరలించి చికిత్స అందిస్తున్నారు. 32 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురైన విషయాన్ని వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రు లు లబోదిబోమంటూ ఆస్పత్రులకు తరలివచ్చా రు. ఆశ్ర మ పాఠశాలలో వంట మనుష లు సక్రమంగా భోజనం, ఆహారం అందించకపోవడం వల్లే ఈ సంఘటన జరిగినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీలు ఆరోపిస్తున్నారు. గతంలో ఒకసారి ఇలాగే జరిగిందని, ఉపాధ్యాయినీలు గుట్టు చప్పుడు కాకుండా వైద్య పరీక్షలు చేయించారనీ విద్యార్థినిలు వాపోయారు. జాగ్రత్తలు తీసుకోవాలని పలుమార్లు విన్నవించినప్పటికీ వారిలో మార్పు రాలేదని ఆరోపించారు. అల్పాహారంలో పురుగులు వచ్చిన కిచిడిని తినడం వల్ల హాస్టల్ విద్యార్థులందరికీ వాంతులు విరోచనాలు అయినట్లు విద్యార్థినీలు తెలిపారు. ప్రస్తుతం సివిల్ ఆస్పత్రిలోనీ ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీకాంత్, డాక్టర్ వివే క్, ప్రశాంతి ముగ్గురి వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థినిలు చికిత్స పొందుతున్నారు. అయితే 32 మంది విద్యార్థినీలలో తీవ్ర అస్వస్థతకు గురైన 14 మంది లో శ్రీవిద్య, లక్ష్మి ్మ, భానుతేజ, హారిక, సింధు, నందిని, వేదాం తి, వర్షిత, నాగవర్షిత, నిత్య ప్రియరా ని , అలేఖ్య, చైత్ర, విద్యార్థినీలు మండల కేంద్రంలో ని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సివిల్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థినిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిచిడీలో పురుగు వచ్చిందని అల్పాహారం తీసుకున్న విద్యార్థినిలు స్వల్పంగా అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థినీలు అందించిన సమాచారం మేరకు వంట మనుషుల లోపాన్ని గ్రహించడం జరిగిందని చెప్పారు. ఈ సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థినీల పరిస్థితి క్షేమంగా ఉందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ రవికుమార్, డి.ఎస్.పి సంపత్ కుమార్, సీఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీకాంత్, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, వైద్యులు, విద్యార్థినిల తల్లిదండ్రు లు ఉన్నారు.

## వారం రోజుల్లో

# ఎత్తిపోతలు ప్రారంభించాలి..

- –ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీళ్లు నింపుతలేదు..
- –ఎత్తిపోతలు ప్రారంభించకుంటే పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతాం
- –వెంటనే పంప్ హౌజ్ మెటార్లను ఆన్ చేయాలి
- –బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్

### కాళేశ్వరం, ఆగష్టు 4, ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌజ్ ఆవరణలోకి బీఆర్ఎస్ బృందం చేరేకుంది. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు పంపుహౌస్ సందర్శించారు. కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేయాలని, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంపుహౌస్ అప్రోచ్ చానల్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గోదావరి ప్రవాహాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, రసమయి బాలకిషన్, రవిశంకర్, దాసరి మనోహర్ రెడ్డిలు పరిశీలించారు. బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో మహదేవపూర్ సిఐ రామచంద్రారావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డిలతో పాటు పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విరమింప ప్రయత్నాన్ని చేయగా బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా విరమించకుండా నినాదాలు చేశారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి పంపుహౌస్ వద్ద బీఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. పంపుహౌస్ వద్ద నీళ్లు ఉండి ఎత్తిపోతలు చేసే అవకాశం ఉందని, ఎత్తిపోతలు ప్రారంభించి రిజర్వాయర్, చెరువులు నింపే అవకాశం ఉందన్నారు. కావున నీటిని ఎత్తిపోయాలన్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నింపుతలేరని విమర్శించారు. ఎన్‌డిఎస్ఏ రిపోర్ట్ ప్రకారం నీటి ఎత్తిపోతలు జరపరాదని ఈఎన్సీ తెలిపారని అన్నారు. యాజమాన్యం రిపేరు చేసుకోవచ్చని, ప్రభుత్వం ఆదేశిస్తే ఎల్అండ్‌టి సంస్థ రిపేరు చేసి ఇస్తారన్నారు. అవకాశమున్న నీరు ఎత్తిపోయకుండా రైతులను చంపుతున్నారన్నారు. కన్నెపల్లి పంపుహౌస్‌లో వారం రోజుల్లో నీళ్లు ఎత్తిపోతలు ప్రారంభించాలని లేకుంటే బీఆర్ఎస్ పక్షాన కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావుల ఆదేశాలమేరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ సోమవారం జరిగిన విషయాలు పరిగణలోకి తీసుకోవాలన్నారు.వెంటనే పంపుహౌస్ మోటార్లను ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో పాటు మాజీ జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ–రాకేష్, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, కేదారి గీత, శ్రీలక్ష్మీ చౌదరి, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిపాలతో శిశువుల రోగనిరోధక శక్తి పెంపు

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభుత్వ

శిశువులకు తల్లిపాలను పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందుతుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా.కిషన్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్టు సీడీపీవో మధురిమ, లోకల్ సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ హాస్పిటల్‌ను సందర్శించి తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే పాలను ముర్రుపాలు అంటారని, ఈ పాలు దివ్య ఔషధంగా పనిచేస్తాయని, ఈ పాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పిల్లలకు పుట్టుకతోనే అందించిన వారమవుతామని



తెలిపారు. పుట్టిన గంటలోపు పాలు ఇవ్వడానికి గర్భిణీతో ఉండేవారు ప్రోత్సహించాలని తెలిపారు. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి ద్రవాలు పిల్లలకు అందజేయవద్దని సూచించారు. ఇలా ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని, తల్లి బిడ్డల అనుబంధం మరింత పెరుగుతుందని, డెలివరీ అయి హాస్పిటల్లో అడ్మిట్ అయి ఉన్న 25 మంది తల్లులకు, డెలివరీకి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. అనంతరం బ్రెడ్,పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరెంట్ కిషన్, సీడీపీవో మధురిమ,గైనకాలజిస్ట్ లు డాక్టర్ నిర్మల,డా నవత, డా. ప్రతాప్, సుభాన్, బీని వసంత,తివిలీ కవిత, ప్రాజెక్టు సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 4, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు ప్రతి ఇంటికి వెళ్లి చేయాలన్నారు. సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి ఫారసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎం రజిత, కత్తి సరస్వతి, ప్రభావతి, సునిత, ఆశా కార్యకర్తలు, సునిత, సరళ, శ్రీమాత, రమ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దంచికొట్టిన భారీ వర్షం

**-మత్తడి పోస్తున్న చెరువులు, కుంటలు**

**-రైతన్నల సంతోషం**

చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమై రోజులు గడిచినప్పటికి ఇప్పటి వరకు ఏకదాటిగా భారీ వర్షం నమోదు కాలేదు. ఇటీవల కురిసిన మోస్తారు వర్షాలే కురిసాయి. అలాంటిది రాత్రికి రాత్రే మండలంలో కుండపోత వాన కురిసింది. ఆదివారం అర్ధరాత్రి మొదలైన వర్షం ఓ గంట పాటు కురుస్తూనే ఉంది.

**-మత్తళ్లు పోస్తున్న చెరువులు... కుంటలు...**

కాగా మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, పొంగి ప్రవహించాయి. సోమవారం ఉదయం ఎటు చేసిన వరద నీరే ప్రవహిస్తుంటంతో మండల ప్రజలు ఆశ్చర్యపోయారు. ఇన్ని రోజుల వర్షం ఒక రాత్రి కురిసిందంటూ ఆశ్చర్యపోయారు. గత నాలుగు రోజులుగా ఉక్కపోత ఎండతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు భారీ వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని కోనాపురం,



ముగ్దుంపురం, అమీనాబాద్ వంటి ప్రధాన చెరువులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువులు కుంటలు మత్తళ్లు పోస్తున్నాయి. ముగ్దుంపురం ఊర చెరువు మత్తడి నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారిపై ఉన్న లోలెవల్ వంతెనను తాకుతూ వెళ్లాయి. అలాగే పాఖాల వట్టెవాగు మండలంలో ఉధృతంగా ప్రవహిస్తుంది.

**-రైతన్నల సంతోషం....**

కాగా ఒక్కసారిగా కుండపోత వర్షం కురియడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే వరినాట్లు పూర్తి చేసుకున్న రైతులు పంటలపై దిగులు పడ్డారు. అలాంటిది ఒక్కరాత్రే కురిసిన వర్షంపై రైతులు పంటల సాగుపై భరోసగా ఉండిపోయారు. ఎటుచూసిన వరద నీరు ప్రవహిస్తుంది.

**-భిన్నంగా కనిపిస్తున్న వాతావరణ పరిస్థితులు....**

కాగా రోజు రోజుకు వాతావరణంలో బిన్నమైన వాతావరణం కనిపించడంతో ప్రజలు హైరానా పడుతున్నారు. గత నాలుగు రోజులుగా ఉక్కిరి బిక్కిరి ఎండతాపం పెరిగిపోయింది. అలాంటిది భారీ వర్షం కురిసినప్పటికి సోమవారం పగటి పూట వాతావరణం విచిత్రంగా ఉండిపోయింది. ఇది వర్షాకాలమా వేసవి కాలమా అన్నట్లుగా కనిపించడంతో ప్రజలు తేరుకోలేక పోతున్నారు. వర్షం పడ్డప్పుడే చల్లగా మిగతా సమయంలో ఉక్కపోత ఉండటం విచిత్రంగా ఉందంటున్నారు. కాగా మండలంలో 70.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

## మురికి నీరు కూపంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**-స్పందించని అధికారులు**

**-బిఆర్ఎస్ నాయకుడు గంప రాజేశ్వర్**

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



పట్టణంలోని వరంగల్ రోడ్డులో నందిని దాబా సమీపంలో ఉన్న మురికి నీటి గుంటతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ గుంతను పూడ్చివేయాలని బిఆర్ఎస్ నాయకుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ కోరారు. గుంతలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతం అవుతున్నాయని అదేవిధంగా గుంతలోకి మురికి నీరు రావడంతో దుర్గంధమైన వాసన వస్తుందని ఈ గుంత నుంచి పక్కపాపులోకి నీరు పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై శానిటరి ఇన్స్పెక్టర్ మున్సిపల్ కమీషనర్‌కు తెలిపినప్పటికి స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే గుంతలోని నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు.

## బదిలీ అయిన పోలీస్ సిబ్బందికి సన్మానం

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మంద బాబు గారు ఏ ఎస్ఐ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి బదిలీ కావడం జరిగింది. అదే విధంగా ఇటీవల జరిగిన కానిస్టేబుళ్ల బదిలీల్లో భాగంగా నర్సంపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 5 గురు కానిస్టేబుళ్లు ఆరే. కృష్ణ, గంగుల. శ్రీనివాస్, బొక్కల. శ్రీనివాస్, భూసని స్వామి, కోట. రాజు వరంగల్ కమిషనరేట్ లోని వివిధ పోలీసు స్టేషన్ లకి బదిలీ కావడం జరిగింది. వీరందరినీ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి సార్, ఎస్ఐ లు, తోటి సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు.

## దుగ్గొండి విద్యుత్ ఏఈ గుండెపోటుతో మృతి

దుగ్గొండి, ఆగస్టు 4, ప్రభాతవార్త



దుగ్గొండి విద్యుత్ ఏఈ సింగారపు రామ్మూర్తి గుండెపోటుతో సోమవారం మృతిచెందారన్నారు. దుగ్గొండిలో గత మూడు సంవత్సరాల నుండి ట్రాన్స్ కో విభాగంలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. మండలంలో రైతులకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు పరిష్కరించేవాడన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. వైద్య సేవలు అందే క్రమంలో గుండుపోటుకు గురై సోమవారం మృతిచెందారన్నారు. మృతునికి భార్య కుమారుడు కూతురు ఉన్నారన్నారు. మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## దుగ్గొండి ఏపీఎంగా ఈద రాజ్‌కుమార్

దుగ్గొండి, ఆగస్టు 4, ప్రభాతవార్త

దుగ్గొండి, ఆగస్టు ప్రశాంతి మహిళా సమాఖ్య ఏపీఎంగా ఈద రమేష్‌కుమార్ సోమవారం విధుల్లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా చెల్పూరి మండలం నుండి దుగ్గొండికి వచ్చారన్నారు. ఇక్కడ పనిచేసినా గుజ్జుల రాజ్‌కుమార్ సంగెం మండలంకు బదిలీపై వెళ్లాడన్నారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్య(48) అనే వ్యక్తి కూలిపని చేశాడన్నారు. కాగా అతను మధ్యానికి అలవాటు పడగా ఇంట్లో తరుచుగా గొడవలు జరిగేవన్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ నెల 2న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా మృతుని కుమారుడు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.




# విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి

**-రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామగుండం రామ్మూర్తి**

**-విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత**

**-శాన్వి క్రీడా పాఠశాలకు ఎంపికవడం పట్ల అభినందన**

*కాళేశ్వరం, ఆగష్టు 4, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మడలంలోని కాళేశ్వరంలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యాం ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామగుండం రామ్మూర్తి తను విద్యాబోధన చేసి పదవి విరమణ పొందిన పాఠశాలకు రూ.10,000/- విలువైన టై, బెల్ట్, మొదటి తరగతి వరకు విద్యార్థులకు అవసరమైన వివిధ రకాల చూచిరాత కాపీలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పిల్లలు ఉన్నత ఆశయాలను కలిగి ఉండి ఊరికి తాము చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని చెప్పారు. ప్రత్యేకంగా క్రీడా పాఠశాలకు ఎంపికైన కె.శాన్విని అభినందిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీష్షులు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రామ్మూర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్య శాఖ సమస్త సిబ్బంది అందుబాటులో ఉండాలి..

**-ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి**

**-బొప్పారంలో డెంగ్యూ పాజిటివ్ గృహం సందర్శన**

*కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బొప్పారం గ్రామాన్నిఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. బొప్పారం గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఏల అర్క గృహాన్ని సందర్శించారు. పేషంట్ యొక్క రిపోర్టు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంటి పరిసరాలను, గ్రామ పరిసరాలను కూడా పర్యవేక్షి ంచారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, ఫార్మసిని సందర్శించారు. పేషంట్లకు అందుతున్న సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సందర్శన కార్యక్రమంలో వారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి తృ. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జ్ అధికారిణీ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ఎంపీడీవో అద్దూరి బాబు, ఎంపీఓ పిల్లి వీరస్వామి, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక, డాక్టర్ హారిక, వైద్య సిబ్బంది ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# జనగణలలో ఆదివాసులకు "షెడ్యూల్ ట్రైబ్స్" కాలం కేటాయించాలి

**-ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సెలవుగా ప్రకటించాలి**

**-గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్**

*మహముత్తారం, ఆగష్టు 4, ప్రభాతవార్త*



2027 జనగణలలో ఆదివాసులకు "షెడ్యూల్ ట్రైబ్స్" కాలం కేటాయించాలని, ప్రపంచ ఆదివాసి దినోత్సవంనీ ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, ఆదివాసి గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవంరోత్సవాలలో భాగంగా సోమవారం రోజున మహముత్తారం మండలం పోలంపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు వారి జీవన శైలి ఇతర సమాజాలకు భిన్నంగా ఉంటుందనీ, ఆదివాసులు విగ్రహ ఆరాధకులు కాదని, ప్రకృతి ఆరాధకులని వీరి పూజా వ్యవహారాలు వేరుగా ఉంటాయని అన్నారు, వీరిని జనగణలలో ఏదో ఒక మతం కింద నమోదు చేయడం వలన వీరి అభివృద్ధి కి అస్తిత్వానికి ముప్పు వాటిల్లుతుందని అందుకే 2027 జనగణలో ఆదివాసులకు షెడ్యూల్ ట్రైబ్స్ కాలం కేటాయించాలని అదేవిధంగా ఆదివాసి దినోత్సవంని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించినప్పుడే ఆదివాసులలోని ఉద్యోగులు, మేధావులు సంస్కృతి మీద, సమాజం మీద అవగాహన ఉన్నటువంటి వ్యక్తులు పాల్గొనడం వలన ఆదివాసులకు ఉపయోగం జరుగుతుందని, కావున అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 ని ప్రభుత్వ సెలవు దినంగా కేటాయించాలని అదేవిధంగా మౌలిక సదుపాయాలను కల్పించి ఆదివాసి గ్రామాలలో సమస్యలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆదివాసి జెండా పండుగలు వారోత్సవాలలో భాగంగా ప్రతి గ్రామంలో జెండా పండుగలు చేసుకుంటూ తమ సంస్కృతి, సాంప్రదాయాలు, కలలు పునర్జీవింప పడే విధంగా ఆదివాసి సమాజం యొక్క ప్రత్యేకతను చాటి చెప్పే విధంగా ప్రతి ఒక్కరు ఆదివాసులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పోలం సతీష్, బద్ది రాజయ్య, రామినేని రాజు, నాగరాజు, తోట లక్ష్మయ్య, గుంటి అంజలి, తోట శ్రీ చందన, గుండపు తేజస్విని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన శిశువుకు తల్లి పాలు తప్పనిసరి

**-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.శివరాణి**

**-అంకుషాపూర్, బయ్యారంలో తల్లిపాల వారోత్సవాలు**

*కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త*



మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం సెక్టార్‌లో గల అంకుషాపూర్, బయ్యారం అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలల లోపు ఎలాంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ద్రవపదార్థాలు ఇచ్చినట్లయితే నీళ్ల విరోచనాలు, న్యూమోనియా శ్వాసకోశ జబ్బులతో పిల్లలు ఇబ్బంది పడటం జరుగుతుందని తెలిపారు. ఉబకాయానికి లోనవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తల్లిపాలు ఇవ్వకపోవడం వలన తల్లులకు రొమ్ము క్యాన్సర్, అండాశయం క్యాన్సర్ భారిన పడడం జరుగుతుందన్నారు. కావున బిడ్డకు తప్పకుండా తల్లిపాలు పట్టించాలని చెప్పారు. ఆరు నెలల తర్వాత బిడ్డకు అన్నప్రాసన చేపించి బిడ్డకు అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమానికి సెక్టార్ సూపర్ వైజర్ కే.శివరాణి, స్వచ్ఛంద సంస్థ ప్రథమ్ ఎన్జీవో సమ్మయ్య, అంగన్వాడీ టీచర్స్ హైమావతి, షాహెద, శ్రీలత, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

**-భూపాలపల్లి, మహదేవపూర్, కాటారం మండలాల్లో సుడిగాలి పర్యటన**

*మహదేవపూర్, ఆగష్టు 4, ప్రభాతవార్త*



సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతో పాటు వైద్య ఆరోగ్యశాఖ సమస్త సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్యారోగ్య శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణ అధికారి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, సీనియర్ ఐఎఎస్ అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రిని, మహదేవపూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంను, ఐసి టిసి కేంద్రంను, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొప్పారం సబ్ సెంటర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి, ఐపీ కేసుల సంఖ్య ఎంత ఉందని, ఎలాంటి వ్యాధి బారిన పడిన ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మహదేవపూర్ ఐసిటిసిని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆన్ లైన్ నమోదు ప్రక్రియను, హెచ్ఐవి బాధితులకు అందుతున్న ఏఆర్టీ మందులు మొదలగు వివరాలను ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్‌ను టీజీ సాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్ వార్డును తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను, కేస్ షీట్లను తెప్పించుకొని రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తృ. వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, ఇంచార్జ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మహదేవపూర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ విద్యావతి, ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డ్యూటీ డాక్టర్ సుకన్య, ములుగు దిశా సిపిఎం జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్లు వినయ్ కుమారి, బాలమణి, ఎల్‌టి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్స్ మేనేజ్మెంట్ బాధ్యతగా వ్యవహరించాలి

*ఆగస్టు 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:సోమవారం హనుమకొండ స్టేషన్ పరిధిలోని ఉన్న అన్ని హాస్పిటల్స్ పిఆర్ఓ మరియు మేనేజర్ లతో హనుమకొండ మచ్చ శివకుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ పేషెంట్కి అవసరం లేకపోయినా ఖరీదైన స్కాన్లు, బ్లడ్ టెస్టులు చేయించడంమందులు, సేవలు తీసుకోకపోయినా వాటికి బిల్లులు తయారు చేయడంసాధారణ వాడుక గదులను ఐసియూ అని చూపించడం, ఎక్కువ డబ్బు వసూలు చేయడం, అసలు డాక్టర్లను కాకుండా ట్రైనింగ్ డాక్టర్లతో చికిత్స చేయించడం, రోగికి, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వకపోవడం వంటి వాటికి పాల్పడినట్టు పిర్యాదు వస్తే కేసులు నమోదు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు తప్పనిసరిగా క్రింది విషయాలు ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. పేషెంట్స్ ఎల్లప్పుడూ బిల్లులు, ప్రిస్క్రిప్షన్లు తీసుకోవాలి. ముఖ్యంగా పెద్ద చికిత్సల విషయంలో రెండో అభిప్రాయం తీసుకోవాలని, హాస్పిటల్ మేనేజ్మెంట్కి లేఖ లేదా ఈమెయిల్ రూపంలో ఫిర్యాదు చేయాలి. జిల్లా ఆరోగ్య అధికారులు లేదా హెల్త్ డిపార్ట్మెంట్కి ఫిర్యాదు చేయవచ్చునని. ఆరోగ్య శాఖ అధికారుల ను సంప్రదించాలి ఏదైనా మీకు



అన్యాయం జరిగినట్టు అనిపిస్తే జిల్లా కలెక్టర్ లేదా ఆఫీసులో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అదే కాకుండా ముఖ్యంగా హాస్పటల్ ముందు ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి వాహనాలను మరియు ఆసుపత్రి అంబులెన్స్ లను రోడ్డు పై అడ్డగోలుగా పెడుతున్నారని ఆ విధంగా ఇతర ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. ఆస్పత్రి వద్ద ఏదైనా పేషెంట్ విషయంలో గొడవ జరిగితే ముందే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు. ఆస్పత్రిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని రోడ్డు వైపు కూడా కెమెరాలు ఉండేటట్టు చూడాలని కోరారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం

*ఆగస్టు 04, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్*

:గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులకు ఇచ్చిన ప్రతీహామీ నిలబెట్టుకుంటామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు మేలు చేయడం, వారి కుటుంబాలకు అండగా నిలవటం తమ ప్రథమ కర్తవ్యమని చెప్పారు. ఆ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న కళను నిజం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ప్రకటించారు. ఈ ఏడాది చివరినాటికి హామీలు అమలుపరచి, అన్ని పనులను పూర్తి చేసి గౌరవ సభ్యుల తీర్పు కోరుతామని ప్రకటించారు. ఈరోజు డెస్క్ జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఇన్సురెన్స్ ఫారాల స్వీకరణ కార్యక్రమంలో వారిని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో



ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ చేస్తున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, సహాయకార్యదర్శులు పొడిచెట్టి విష్ణువర్ధన్, పెద్దపెల్లి వరప్రసాద్, బూర్ల నరెందర్, వలిశెట్టి సుధాకర్, క్లబ్ పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ వర్దెల్లి లింగయ్య, నమస్తే తెలంగాణ ఎడిషన్ ఇంచార్జ్ రామగిరి కిరణ్, డెస్క్ జర్నలిస్టులు, జర్నలిస్టులు

## తుమ్మితే ఊడిపోయే ముక్కు కు ఎందుకు ఈ తపన

*ఆగస్టు 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తుమ్మితే ఊడిపోయే ముక్కు కు ఎందుకో ఈ తపన ? ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ ద్వారా కండక్టర్, డ్రైవర్ నియమాకాలు జరిగినవి. అయితే కేవలం డిసెంబర్ 31 వరకే ఈ ఉద్యోగాలు ఉంటాయని, డిసెంబర్ 31 తర్వాత వెంటనే వారిని తొలగిస్తామని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేస్తున్నా నిరుద్యోగులు ఇంకా ఆర్టీసీలో ఉద్యోగాలు ఉన్నాయని ప్రతిరోజు రీజినల్ మేనేజర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సందులో సడేమియా అన్నట్లు కొంతమంది ఏజెంట్లు, బ్రోకర్లు ఉద్యోగాల పేరిట వసూళ్లకు పాల్పడుతున్నారు, వసూళ్లకు పాల్పడిన ఏజెంట్ల దందాపై వార్త సాక్షాలతో గత నెల జూలై 1 న వెలుగులోకి తీసుకొచ్చింది. అయినా కూడా కొంతమంది నిరుద్యోగులు ఇంకా బ్రోకర్ల మాట నమ్మి మోసపోతున్నారు. ఇప్పటికైనా ఓ నిరుద్యోగ యువకుల్లారా ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలపై భ్రమలు తొలగించుకోండి, సాక్షాత్తు రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఔట్సోర్సింగ్ ఉద్యోగాలపై పూర్తి క్లారిటీ ఇస్తుందన్న మోసాలకు గురికావద్దు. డిసెంబర్ 31 వరకే మీ ఉద్యోగాలు అంతేకాక డ్యూటీలో మోసాలకు ఫ్రాడింగ్ కి పాల్పడితే పోలీస్ కేసు తప్పదు, జైలు జీవితం తప్పదు.

## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల దత్తత కార్యక్రమం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 4 :*

స్థానిక చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, ఆరోగ్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అప్ గ్రేడ్ మై క్లాసురూమ్ సంస్థ సహకారముతో కళ్ళజోడులు పంపిణి మరియు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్యల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చడం కొరకు ఎర్త్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పెద్ది ప్రమోద్ మరియు కలవేణి శ్రీనివాస్ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన " విద్య, కళలు మరియు ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వారి సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు. అదే విధముగా ఎర్త్ ఫౌండేషన్ కో ఫౌండర్ కలవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ మారుమూల గ్రామాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి వ్యక్తి గత అభివృద్ధికి అవసరమైన సేవలు కొనసాగిస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత , ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కోఆర్డినేటర్లు రాజు, ఆంజనేయులు, ఏ ఏ పి సి వైస్ చైర్మన్ శోభ ,మోటివేషన్ స్పీకర్ నరేష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మడికొండ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ లో అవయవ దాన అవగాహన సదస్సు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 4 :*

15వ జాతీయ అవయవ దాన దినోత్సవం రోజును పురస్కరించుకుని, ఆదివారం నాడు మడికొండ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ !! హైస్కూల్ (బాలుర) నందు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ బత్తుల కుమారస్వామి అధ్యక్షతన అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సలహాదారులు కె. పురుషోత్తం, ప్రచార కార్యదర్శి వి. శ్రీనివాస్ లు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ 2008 సంవత్సరంలో సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో ఆవిర్భవించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ అంశంపై విశేష కృషి చేస్తున్నదని ,ఇప్పటివరకు 1511 నేత్రదానాలు, 151 శరీర దానాలు, 90 అవయవ దానాలు జరిగినాయని ,1600 పైగా అవగాహన సదస్సులు నిర్వహించడం మూలంగా, 50 వేల పైన ప్రజలు ఈ దానాలకు ముందుకు వచ్చారని శ్రవణ్ కుమార్ తెలిపారు . కోట్ల రూపాయలు పెట్టినా మార్కెట్లో లభించని అవయవ, శరీర నేత్రాలు మరణానంతరం మట్టిలో వృదా పోనీయకుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ కరపత్రాలను ఇంచార్జి టీచర్ విద్యాసాగర్, శ్రవణ్ కుమార్, కె. పురుషోత్తం, వి. శ్రీనివాస్ లు ఆవిష్కరించారు. ఇట్టి ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమం విధ్యార్థులకు అందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు విద్యాసాగర్ ధన్యవాదాలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన సింగరేణి అంబులెన్స్ డ్రైవర్

*ఆగస్టు 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:సోమవారం సాయంత్రం సింగరేణి కాలరీస్ కి చెందిన అంబులెన్స్ డ్రైవర్ సూరపాక ప్రశాంత్, వయస్సు 30 సంవత్సరాలు, మణుగూరు నివాసి త్రాగి డ్రైవ్ చేస్తుండగా హనుమకొండ అశోక జంక్షన్ సమీపంలో పోలీసులు తనిఖీ చేస్తుండగా డ్రంకెన్ డ్రైవ్ 83 శాతం త్రాగి ఉన్నట్లు బ్రీత్ అనలైజర్ టెస్ట్ ద్వారా పట్టుబడ్డాడు. వెంటనే ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని పక్కనపెట్టి పోలీస్ స్టేషన్ తరలించారు. రేపు డ్రైవర్ కి కౌన్సిలింగ్ ఇచ్చి కోర్టు లో హాజరు పరుచనున్నట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి తెలియజేశారు. అంబులెన్స్ డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వారి కదలికలను అంబులెన్స్ లో ప్రయాణిస్తున్న పేషెంట్లు, వారి తాలూకు వ్యక్తులు గమనించాలని, ఎవరైనా త్రాగి ఉండి డ్రైవింగ్ చేస్తున్నట్లయితే 100 కి ఫోన్ చేయాలని హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి తెలిపారు. తద్వారా త్రాగి డ్రైవ్ చేసే వారి నుండి వచ్చే ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు.

## నిరుద్యోగులు దళారులను నమ్మి మోసపోకండి

*ఆగస్టు 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:వరంగల్ రీజియన్ లో తాత్కాలిక పద్ధతిలోనే కాంట్రాక్టర్ల ద్వారా కండక్టర్, డ్రైవర్ ఉద్యోగాలు నియమించామని, ఈ సంవత్సరం డిసెంబర్ 31న అనగా డిసెంబర్ 31, 2025 న కాంట్రాక్టర్ల ద్వారా ఔట్సోర్సింగ్ పద్ధతిన నియమించిన తాత్కాలిక ఉద్యోగాలు పూర్తిగా తొలగిస్తామని, కాబట్టి నిరుద్యోగులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఉద్యోగాల పేరిట ఎవరైనా కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేసినట్లు సాక్షాధారాలతో తనవద్దకు వస్తే



తక్షణమే ఆ కాంట్రాక్ట రద్దు చేస్తామని అన్నారు. అంతేకాక ఇప్పటివరకు నియమించిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు డ్యూటీలో మోసానికి పాల్పడి ప్రయాణికులకు టికెట్ ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తే వారిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తామని చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటికే రిక్రూట్మెంట్ అయిపోయిందని, ఇంకా రిక్రూట్మెంట్ చేస్తామని ఉద్యోగాల పేరిట కాంట్రాక్టర్లు ఎవరి వద్దనుండైనా డబ్బులు వసూలు చేస్తే అటువంటి విషయంలో ఆర్టీసీకి సంస్థకు, ఆ కాంట్రాక్టర్లకు ఎటువంటి సంబంధం ఉండదని, కాబట్టి నిరుద్యోగులు కాంట్రాక్టర్లను నమ్మి ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చి మోసపోవద్దని రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త ద్వారా తెలియజేశారు. అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగాల కోసం రీజినల్ మేనేజర్ కార్యాలయం చుట్టూ తిరగవద్దని ఎటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు లేవని, ఒకవేళ ఎవరైనా ఉన్నాయని అంటే అటువంటి వారికి ఆర్టీసీకి వారికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. అలాగే తప్పుడు ప్రకటనలు ఇస్తూ నిరుద్యోగులను మోసం చేసే దళారుల ఆచూకీ సాక్షాలతో తనకు తెలియజేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*ప్రభాతవార్త ఆగస్టు 4*

సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ప్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్ సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి న ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాల్గొని భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని అన్నారు . ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా ఇంద్రమైన్లు లబ్ధిదారులు సకాలంలో ఇండ్లను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, ప్రధాన కార్యదర్శి సోడపు శ్రీనివాస్, మండల నాయకులు మచ్చ నీలయ్య, కుంట రాజు, గౌరీ ఉప్పలయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి వంద కోట్లు కేటాయించాలి

**6 జరిగే మండల బంద్ కు ప్రజల సహకరించాలి**

**వెంకటాపురం ,రామచంద్రాపురం ఆలుబాక ఎదిర కేంద్రాలలో సిపిఎం శ్రేణులు రాస్తారోకోలు**



**వెంకటాపురం టౌన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలోని ధ్వంసం అయిన రోడ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి అన్నారు సోమవారం నాడు మండల కేంద్రంలో జరిగిన రాస్తారోకో కార్యక్రమాన్ని పాల్గొని ప్రసంగించారు ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గత రెండు సంవత్సరాలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిస్థాయిలో ధ్వంసం అయినవని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలని డిమాండ్ చేశారు రోడ్ల నిర్మాణాన్ని ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో నాణ్యత నాణ్యమైన రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు రాళ్లవాగు బ్రిడ్జితోపాటు, కుక్క తోర్రె, బ్రిడ్జి కూడా కులడానికి సిద్ధంగా ఉందని ఆ రెండు బ్రిడ్జిలను వెంటనే కొత్త బ్రిడ్జిల నిర్మించాలని డిమాండ్ చేశారు రోడ్లకు నిధులు వచ్చేంతవరకు సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు బిఆర్ఎస్ కాంగ్రెస్ ఈ రోడ్ల విధ్వంసనానికి కారణమని విమర్శించారు ఇసుక ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ ఈనెల 6 తేదీన జరిగే మండల బంద్ ను జయప్రదం చేయాలని మండలంలోని రామచంద్రాపురం, ఆలుబాక, ఎదిర,లతో పాటు మండల కేంద్రంలో కూడా పార్టీ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తమ ఆదాయం కోసం ఇసుక ర్యాంప్ లకు అనుమతులు ఇచ్చి, ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేసిందని ఆరోపించారు ఇప్పుడున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు దశల వారి పోరాటం చేస్తున్నామని ఇకనైనా ప్రభుత్వ స్పందించాలని డిమాండ్ చేశారు మండలంలో యాకన్న గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు 40 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక అవస్తలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆరు నెల జరిగే బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు, గిరిజన, దళిత సంఘాలు, బీసీ సంఘాలు సహకరించాలని, అలాగే వ్యాపా రస్తులు ఉద్యోగులు, విద్యార్థులు ప్రజలు సంపూర్ణ బంద్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు కుమ్మరి శీను వంక రాములు, మండల నాయకులు పి శ్రీను, పి రాంబాబు, కే వెంకటేశ్వర్లు, ఈ శీను, ఎస్ రంగయ్య, పి కృష్ణ, టీ నాగేశ్వరరావు, చిట్టెం ఆదినారాయణ కే మాణిక్యం, జి ప్రసాదు, ఎస్ దేవి, నిర్మల, బి సాంబి, ముత్తేసు రమణయ్య, సమ్మయ్య,

# పసర బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మార్క సతీష్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** సోమవారం భాజపా మండల అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యం లో పసర గ్రామంలోని( 71)వ పోలింగ్ బూత్ లో ఇంటింటికీ బిజెపి పథకాలు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, బిజెపి మహబూబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కళ్లపల్లి దేవేందర్ రావు, మండల ఇంచార్జ్ జినుకల కృష్ణకర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులే, అందులో భాగంగా కరోనా నుంచి, ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేసిందన్నారు. అలాగే రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో టాయిలెట్స్, ఎరువుల సబ్సిడీ, పి.యం. విశ్వకర్మ, సీసీ రోడ్లు, వీధిలైట్లు, అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని,ప్రతి ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేశారు. దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నదని, గత కొద్ది రోజుల క్రితం పహల్గం దాడిలో కూడా,చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కె దక్కిందని అన్నారు. ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ, అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ఈనాడు భారతదేశం నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజురోజుకి అభివృద్ధి చెందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్ల పాలించి, ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేస్తుందని తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి (20) నెలలు అవుతున్న, ఆరు గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చి, గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా అర్హులైన ప్రజలకు పథకాలు అందించలేదన్నారు. గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వంనిదే, రాబోయే స్థానిక ఎంపీటీసీ జడ్పీటిసి సర్పంచ్ వార్డు మెంబర్లను భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన మండలంలో ఉన్న గ్రామాలను చాలా సుభిక్షంగా దినదిన అభివృద్ధి పరంగా గ్రామాలు అభివృద్ధి వైపు నడిపించుకుందామని అన్నారు. ఉజ్వల యోజన పథకం కింద ప్రతి పేద మహిళల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేయటం ద్వారా కట్టెల పొగ నుండి విముక్తి కలిగించారని, చట్ట సభల్లో 33!! రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో మహిళా సాధికారత సాకారం చేయటం జరిగింది. దశాబ్దాల పాటు రైతులు ఎదురు చూసిన "పసుపు బోర్డు" కల సాకారం చేశారని, ప్రతి మారు మూల గ్రామాల్లో విద్యా, వైద్యాన్ని చేరువ చేస్తూ ఎయిమ్స్, మరియు సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేశారనీ, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేశారనీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్ టైల్ మిల్స్, అభివృద్ధికి ఆమోదించారని, తెలిపారు. అదే విధంగా 11 సంవత్సరాలలో ధనిక రాష్ట్ర మైన తెలంగాణ ను అప్పుల రాష్ట్రం గా మార్చిన ఘనత కాంగ్రెస్, బి ఆర్ యస్ రెండు పార్టీలదే అని, అవినీతి, కుటుంబ పాలన పేటెంట్ ఈ పార్టీలదే నని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ కుండా రాజ్యాంగ స్ఫూర్తి ని దెబ్బ తీస్తున్న కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని, విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతుల రైతు భరోసా అమలు లేకపోవడం కాంగ్రెస్ పార్టీ నైజానికి అద్దం పడుతుంది అని, ప్రతి గడపగడపకు వివరించమని అన్నారు...ఈ కార్యక్రమంలో కర్ర సాంబశివరెడ్డి, సాంసోత్ రాజన్న నాయక్ , మేరుగు సత్యనారాయణ, ఏదునూరి రమేష్, ఆకుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 65 ఫిర్యాదులు

**.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త.** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు రాగా అత్యధి కంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 07, పెన్షన్ 09, ఇతర శాఖలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## న్యాయ కళాశాల సాధన కై ప్రాజెక్టు అధికారి వినతి పత్రం

**ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యం... జి ఎస్ పి సోంది వీరయ్య**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త** ఆదిమ తెగలను విద్య రంగంలో చైతన్యం చేయటమే లక్ష్యంగా ముందుకు పోతామని గోండ్వానా సంక్షేమ పరిషత్ స్టేట్ కన్వీనర్ సోంది వీరయ్య అన్నారు. భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని సోమవారం ఏటూరు నాగారం ఐటీడీఏ ఎపిఒ వసంతరావు కి మెమొరాండం అంద చేశారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ బిడ్డలను విద్యా రంగంలో ముందుకు రాణించేందుకు లా కళాశాల ఎంతో మేలు చేస్తుం దన్నారు. ఆదిమ తెగల కోసం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యం గోండ్వానా సంక్షేమ పరిషత్ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొన్నారు.

## విద్యావేత్త తమ్మళ్ల సమ్మయ్య మృతి తీరనిలోటు

**సమాజానికి విశిష్ట సేవలందించిన ప్రతిభ వంతుడు,, యువత ఆదర్శంగా నిలబడే విధంగా గైడుగా నిలిచె,, సౌమ్యుడికి ఆ దేవుడు అన్యా యం చేశాడు,**



**మేడారం ప్రభాతవార్త ఆగష్టు 04** మంచి విద్యావేత్త అయిన తమ్మయ్య సమ్మయ్య గుండెపోటుతో మృతి చెందడం తీరనిలోటుగ ఉంది. మండలం లోని కాటాపురంకు చెందిన ఇతను అకస్మాత్తుగా ఆదివారం ఉదయం చాతీభాగంలో నొప్పివచ్చి (న్ ు వ ా కో ల్ో యు ండ ు . కుటుంబసభ్యులు అంబులెన్స్ లో హైద్రాబాద్ లోని నిమ్స్ కు తరలించారు. ఆదివారం కావడంతో ఆసుపత్రిలో సమయానికి వైద్యం అందలేదు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మృతి చెందినట్లు బంధు వులు కుటుంబసభ్యులు తెలిపారు. మంచివిద్యావేత్త నవతెలంగాణ దినపత్రికలో 15 ఏండ్లుగా రిపోర్టర్ గా పనచేస్తూన్నాడు. అధికారులు, ప్రజా ప్రతినిధులు. తోటిమిత్రులు, యువకులు, మండలవ్యాప్తంగా పేరుకీర్తులు ఉన్నాయి. అందరిపట్ల ఆదర్శంగా ఉండేది. ఇతని అకాలమృతి తీరనిలోటని అందరుకొనియాడారు. జిల్లావ్యాప్తంగా అందరి మన్ననలు పొందాడు. ఇతనుమృతిచెందాడని తెలవగానె మధనపడ్డారు. ఇతనికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మంచిసౌమ్యుడిగా మెదిలె వ్యక్తికి ఆ దేవుడు అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి సేవలందించిన ప్రతిభవంతుడు. అతనిమృతిపట్ల పోలీసులు, వివిధశాఖల అధికారులు, రాజకీయనాయకులు, తీవ్ర దిగ్భ్రంతిని వ్యక్తం చేశారు. గ్రామంలోనే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యువతకు మంచిసూచనలు, సలహాలు ఇచ్చేది, అందరికి ఆదర్శంగా నిలిచాడు.

# ఆకస్మికంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల వసతి గృహం తనిఖీ

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





ములుగు మండలం రాయిని గూడెంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసు కున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు ఇది తొలిమెట్టు అని,భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనం,స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఏటూరునాగారం వార్త

## చెరువులో మునిగి వ్యక్తి మృతి

*భీమదేవరపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త:*



పీవీ స్వగ్రామ వంగరలో ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందారు. స్థానికఎస్సై దివ్య తెలిపిన వివరాల ప్రకారం వంగర గ్రామానికి చెందిన మర్రి ఎల్లమ్మ దశదినకర్మ ఈనెల 3 న కులస్తుల అందరితో పాటు మృతుడు మర్రి ఓదెలు (49) చెరువులో స్నానం చేసి తిరిగి ఇంటికి వెళ్ళగా మృతుడు ఇంటికి చేరుకోకపోవడంతో మృతుడు భార్య మర్రి రాధమ్మ చుట్టుపక్కల వెతికిన కనిపించకపోవడంతో ఈరోజు తెల్లవారుజామున వంగర గ్రామస్తులైన కాల్వ దేవరాజు, బత్తిని అశోక్, ఓదెలు మృతదేహాన్ని చెరువుపై తెలియాలని తో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు.

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

సంపూర్ణత అభియాన్ రాష్ట్ర అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు టి.జి.ఓ.లు ములుగు జిల్లా ఘన సన్మానం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయంతో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు. అదే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ములుగు జిల్లా అధ్యక్షులు కూడా సంఘం తరపున సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పనినే పరమావధిగా భావించి, అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓఎస్ జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ,** ములుగు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను, ఆయన పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి. సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము,కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు,వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలిసిన బల్దియా కమిషనర్.

మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో నగర పర్యటన



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో నగరం లో చేపడుతున్న చర్యలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కమిషనర్ కలిశారు.

## మండలం కేంద్రంలో హోటల్ ప్రారంభోత్సవం

**నడికూడ, ఆగష్టు 4,ప్రభాతవార్త :** నడికూడ మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో నూతనంగా హోటల్ ప్రారంభోత్స వం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎస్ ఐ రమేష్ పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. నూతనంగా హోటల్ ప్రారంభోత్స వం చేసిన బొమ్మ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమోళి, టిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు నర్సాల్లి మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి, నాయకులు గోగుల రాజు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోడెపాక కరుణాకర్, బొల్లె బిక్షపతి, పర్నెం తిరుపతిరెడ్డి, ఈర్ల చిన్ని, మలహలరావు, ఆర్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల కేంద్రంలో హోటల్ ప్రారంభోత్స వం జరగడం శుభ పరిణామం అని అన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

......విగ్రహ ఆవిష్కరణలో మేధావులు..

**ప్రభాత వార్త ఎల్కతుర్తి** మండలంలోని దామెర గ్రామంలో సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వక్తలు మేధావులు గ్రామస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యల. ప్రకాష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని డాక్టర్ భీ ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు . ప్రతి గ్రామంలో ప్రతి మండల ఆఫీసు ముందు అంబేద్కర్ ప్రతిమను ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామని మహనీయుని అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన రాసిన రాజ్యాంగం ఇప్పటివరకు చెక్కుచెదరలేదని ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గొప్పదని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు విగ్రహ కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు ఉపా ధ్యక్షుల ఆధ్వర్యములో విగ్రహాన్ని ఆవిష్కరించారు.



# సమిష్టి కృషితోనే రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించాం

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్‌లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సంపూర్ణతా అవార్డు సాధించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను శాలువా, మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఎంపిక చేసిన మహాముత్తారం, పలిమెల మండలాలను యాస్పిరేషన్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో విద్యా, వైద్యం, వ్యవసాయ, పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో మన జిల్లాకు అవార్డు లభించిందని తెలిపారు. ఇది మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవమని, ఇదే స్ఫూర్తితో సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షి ంచారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రసంగ పాఠం తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. ఇందుకు గాను అన్ని శాఖల అధికారులు 5వ తేది వరకు ప్రగతి నివేదికలు ఇవ్వాలని వారం రోజుల ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగిందని మంగళవారం వరకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు నిధులు మంజూరి చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 4, ప్రభాతవార్త




మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన గృహ లబ్ధిదారులు నిధులు మంజూరి చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు ఇంటింటికి తిరిగి గృహ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ గృహ అనుమతి పత్రం, అందరికి డబ్బులు విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. 23మంది గృహ లబ్ధిదారులకు సంబంధించిన డబ్బులు లబ్ధిదారులకు మంజూరి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ లబ్ధిదారులు మేక సూరక్క, దండు మల్లికాంబ, బండి సంధ్య, దండు కమలమ్మ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ పదవ మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

దుగ్గొండి, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావిలో జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్‌పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్‌లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7న గోవాలో జరిగే అఖిల భారత ఓబీసీ పదవ సభలకు వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీను ఆధ్వర్యంలో గోవాలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి సురేష్‌యాదవ్, కొత్తపెల్లి శివ, బోనగిరి స్వామిముదిరాజ్, కొలిపాక సుధాకర్, మద్దెల కొమురయ్యయాదవ్, ఆలేటి నాగరాజు, నాగెల్లి విజయ్‌కుమార్, జాజుల భరత్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆసియన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కృష్ణవేణికి కాంస్యపతకం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని మాచర్ల కృష్ణ వేణి మలేషియాలో జూలై 30 నుంచి 31 తేదీల మధ్య నిర్వహించిన ఆసియన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ -2025పోటీలలో భారతదేశం తరఫున పాల్గొని కాంస్య పతకాన్నిసాధించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కలిసి ఆమెను శాలువా, జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే. కృష్ణవేణి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, విశ్వవిద్యాలయ దివ్యాంగ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు, కృష్ణ వేణిని అభినందించారు. గతంలోనూ కృష్ణ వేణి డిసెంబర్ 2024, మార్చి 2025 లో కంబోడియాలో జరిగిన పారా ఒలింపిక్స్ లో భారతదేశం తరపున పాల్గొని ఒక కాంస్య పతకం ఒక బంగారు పతకాన్ని గెలుచుకొని విశిష్ట కీర్తి సాధించింది. కృష్ణ వేణి యొక్క ఈ ఘనత విశ్వవిద్యాలయానికి గర్వకారణం కాగా, ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.

## కాంస్యం పథకం విజేతకు ఘన సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మానవ వనరుల విభాగంలో విభాగం ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల మలేషియాలో జరిగిన పదవ ఆసియన్ పారా తైక్వాండో ఛాంపియన్షిప్ లో పాల్గొని కాంస్య పథకాన్ని సాధించిన కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ పరిశోదక విద్యార్థి మాచర్ల కృష్ణవేణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన అధ్యాపకులు డా. చీకటి శ్రీను, డా. ఉమశంకర్, పరిశోధక విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణిలో 90 దరఖాస్తులు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల .నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణిలో 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం పొందే విధంగా పనిచేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



విధి నిర్వహణలో ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా నలుమూలల నుండి 21మంది ప్రజలు ఎస్పీకి నేరుగా తమ సమస్యలను తెలిపారు. సమస్యలను విన్న వెంటనే ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు, పోలీసుల పట్ల గౌరవం నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. బాధితుల సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.

## అకస్మాత్తుగా వ్యక్తి మృతి

పర్వతగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త



అకస్మాత్తుగా ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఇస్లావత్ తండాలో సోమవారం నెలకొంది.మృతుని తల్లి హాస్లీ ఫిర్యాదు మేరకు తన కొడుకు ఇస్లావత్ వెంకన్న(33) ఆదివారం(03-08) ఉదయం ఏడు గంటలకు ఇంటి నుండి దౌలత్ నగర్ కు తన వ్యవసాయ పనుల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తుండగా అకస్మాత్తుగా కండ్లు తిరిగి ధరంసోతు తండ బీటీ రోడ్డుపై పడిపోయినట్లు అతనిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11 గంటలకు చనిపోయినట్లు, మృతుని తల్లి ఇచ్చిన దరఖాస్తు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పర్వతగిరి ఎస్ఐ పేర్కొన్నారు.

# ముంపు సమస్యలను ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమాయత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలిసి గ్రేటర్ వరంగల్ నగరంలోవర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షి ంచి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పుడు నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీత పై సమీక్షి స్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని, జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో 6 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అత్యవసత్యవసర పరిస్థితుల్లో ఈ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు. దీంతో పాటుగా ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు వచ్చే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొని ఉంటే సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారునగరం వరద ముంపు నివారణకు తీసుకొంటున్న ముందస్తు చర్యల విషయంపై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కు వివరించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా,, రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుండి నయీమ్ నగర్ వరకు రిటర్నింగ్ నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారుఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డిఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పసి పాలు తొలి రోగ నిరోధక టీకా: డాక్టర్ రుబీనా

## ఘనంగా తల్లిపాల వారోత్సవం

భీమదేవరపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త:



శిశువుకు పసిపాలు తొలి రోగ నిరోధక టీకా అని వంగర పిహెచ్సి డాక్టర్ రుబీనా అన్నారు. సోమవారం రోజున వంగర ప్రభుత్వాసుపత్రిలో తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించి ఇటీవల సురక్షి తంగా ప్రసవించిన తల్లులకు సన్మానించడం డాక్టర్ రుబీనా మాట్లాడుతూ తల్లిపాల వల్ల శిశువుకు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అపోహలు ఉండవద్దని సూచించారు. ప్రసవించిన తల్లులు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వార్నింగ్ నర్సింగ్ ఆఫీసర్ విమల రాధిక , ఏఎన్ఎం స్వరూప ,ఆశా వర్కర్లైన ,సునీత, కల్పనా, పద్మ, భాగ్య, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ బ్యాగుల వితరణ

నడికూడ, ఆగస్టు 4,ప్రభాతవార్త:



కౌకొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈరోజు లయన్స్ క్లబ్ హనుమకొండ కనకదుర్గ 320ఎఫ్ వారి ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావులరమేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ పాఠశాలలకు బడుగు,బలహీనవర్గాలకు చెందిన వారి పిల్లలో వస్తున్నారని వారికి ఇటువంటి ప్రోత్సాహం ద్వారా గుణాత్మకమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని దీనికి సమాజ భాగస్వామ్య అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈసందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులైన డి.సులోచన ఆర్.సి.కార్యదర్శి గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఐదు రకాలుగా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగుతున్నాయని అదేవిధంగా ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి లయన్స్ ముందుంటుందని ప్రతినిధులు వనజ,శశికళ,ఉమాదేవిలు తెలిపారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయుడు మనోహర్,లావణ్య,సాంబరాజు,సర్దార్, మనోరమ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

# చోరీకి పాల్పడిన ద్విచక్రవాహనం పట్టివేత

## దొంగిలించిన వాహనాలతో తిరిగితే పట్టుబడటం ఖాయం

## హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి

వరంగల్ క్రైం ఆగష్టు 4 ప్రభాతవార్త

ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో 2025 మార్చి నెలలో దొంగిలించబడిన ద్విచక్ర వాహనాన్ని హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు తనికీల్లో భాగంగా పల్సర్ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి మాట్లాడుతూ రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం జరిగింది. గత మార్చి నెలలో కుంజావారి గూడెం గ్రామం, రామచంద్రాపురం మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పోడియం రాంబాబు 2023 జూలై నెలలో 2,20,000 రూపాయలకు కొనుగోలుచేసిన పల్సర్ విఠీ 160 వాహనాన్ని దొంగతనానికి గురైంది. అట్టి వాహనాన్ని మంచిర్యాల్ కి చెందిన అట్కూరీ వేణు అనునతడు వీలిశ్రీ లో అమ్మకానికి పెట్టగా జూన్ 2025 లో మంచిర్యాల్ కి చెందిన ప్రదీప్ 30,000 రూపాయలకు కొనుగోలుచేసాడు. ఈ వాహనానికి నంబర్ ప్లేట్స్ తీసివేసి తిరుగుచుండగా ఆదివారం హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు తనికీలు నిర్వహించారు. ఈ వాహనం నడుపుతున్న వ్యక్తి పోలీస్ ని చూసి వెనుకకు మరలి పారిపోతుండగా అలెర్ట్ అయి వెంటాడి పట్టుకున్నారు. విచారణ చేయగా తస్కరించినట్లు నిర్ధారణకు రావడంతో నిందితుణ్ణి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.



# పేద కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం

ప్రభాత వార్త ఏల్క తుర్తి



మండల పరిధిలోని చింతల పల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులు కలిసీ మృతి చెందిన కుటుంబానికి గ్రామస్తులు బొంకురి.రవి మధర్.సుధాకర్ మహిళా సంఘాలు మరియు గ్రామస్తుల ఆధ్వర్యములో 24 వెయ్యుల రూపాయలను గ్రామస్తులు సేకరించి కుటుమానికి ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలను చూసిన ఇతర గ్రామస్తులు చింతాలపల్లి గ్రామస్తులను కొనియాఢీ ఈ లాంటి కార్యక్రమాలు చెయ్యడం ఆనంద దాయకమని ఈ సందర్భంగా గ్రామస్తులు యువకులు తెలిపారు.

# ఆరే పల్లి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

ప్రభాత వార్త ఏల్కతుర్తి



మండలంలోని ఆరేపల్లి అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్స వాలను గర్భవతులు బాలింతలు అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీచర్. కరుణ మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదలకు అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు అందించ డము శ్రేయస్కరమని ఎదిగే పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా చూడాలని ప్రతి ఒక్క పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసూన.తో పాటు గర్భవతులు బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్‌ను పర్యవేక్షించిన ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి

జనగామ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌రెసిడెన్షియల్ స్కూల్లో స్టాక్‌రూమును సందర్శించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న సామాగ్రిని అరవింద్ కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగావిద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి స్వయంగా పర్యవేక్షించిన అరవింద్ కుమార్‌సోమవారం పట్టణంలోని హనుమకొండ రోడ్డులో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా కలెక్టర్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ పర్యవేక్షించారు. తొలుత రెసిడెన్షియల్ స్కూల్ వద్దకు చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌కు జిల్లా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యదర్శి అరవింద్



కుమార్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాలు కలిసి మొక్కలు నాటారు. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషలకు విద్యార్థులు పుష్ప గుచ్ఛాలు అందించి గార్డ్ ఆఫ్ ఆనర్ పలికి ఘనంగా పాఠశాలలోకి స్వాగతం పలికారు. పాఠశాలలో భోజనశాలను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. వంటగదిని సందర్శించి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల కొరకు తెప్పించిన వంట సామాగ్రి స్టాక్ రూమును సందర్శించి వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ భోజనం చేస్తూ విద్యార్థులతో మాట్లాడారు. భోజనం బాగుంటుందా.. మెను ప్రకారంగా ఆహారం పెడుతున్నారా అని పలు ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ విద్యార్థులతో శ్రద్ధగా చదువుకోవాలని క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నందున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, జిల్లా బాలికల పర్యవేక్షణ అధికారి గౌసియా బేగం, సివిల్ సప్లై డిటిలు శ్రీనివాస్, లచ్చునాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి నిర్వహణపట్ల అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేవాదుల నీటి ద్వారా జిల్లాలోని పంట పొలాలను కాపాడుకునే అవకాశం ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ రైతులు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియంశ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతుల పొలాలు ఎండిపోకుండా నీటిని సర్దుబాటు చేయాలని, నీటి నిర్వహణపట్ల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి వంతుల వారీగా అందిస్తూ రైతులందరికి సహకరించాలన్నారు. వర్షపాతం తక్కువగా నమోదైనందున నీటిని వృధా కాకుండా పంటలకు నీరు అందించే బాధ్యత అధికారులదేనన్నారు. వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో రైతులు ఆందోళన పడకుండా నీటి నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కొంతమంది రైతులు తమకు భూముల విషయంలో న్యాయం చేయాలని సమావేశం దృష్టికి తీసుకరాగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిష్కరించేందుకు కృషిచేస్తానని వారికి తెలిపారు. నీళ్లు రాని బొమ్మకూరు పరిసర ప్రాంతాలలోని మేకలు గట్టు, మండల గూడెం, ఖిలాషాపూర్, కేశవతండా, చర్లతండా తదితర తండాలు, గ్రామాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆయా గ్రామాలలోని చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ రైతులకు సాగునీటి కొరత రానీయ కూడదని, రైతులకు కూడా ధైర్యం చెప్పాలని అధికారులకు తెలియ చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, హనుమకొండ జిల్లాల నీటిపారుదల శాఖ ఎస్సీలు సుధీర్, వెంకటేశ్వర్లు డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన బీఆర్ఎస్‌నాయకులు

నర్మెట, ఆగస్టు4 ప్రభాతవార్త : జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వరెడ్డి కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులతో కలిసి సోమవారం మండలకేంద్రంలో మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ ముగ్గుల పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమలాకర్‌రెడ్డి, నర్మెట్ట గ్రామశాఖ అధ్యక్షుడు నక్కలరవి, మండల నాయకులు నక్కల తిరుపతి పొన్నం బాలకృష్ణ, ముఖ్ఖర మహేందర్, కూకట్ల రవి, మేడుదుల రాజు, కరుణాకర్, ఎస్ఆర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్-నాగిరెడ్డిపల్లి రోడ్డు మరమ్మతులు చేయాలి

బచ్చన్నపేట, ఆగస్టు4 ప్రభాతవార్త :



గంగపూరం నుంచి నాగిరెడ్డిపల్లి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు 8కిలో మిటర్లు రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. నడిరోడ్డుపై గుంతలు పూడ్చివేయాలని పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని బిజెపి మండల అధ్యక్షుడు బంగారం మహేష్ ఆరోపించారు. నడిరోడ్డుపై గుంతలు ఏర్పడి చిన్నపాటి వర్షానికి ఆర్అండ్‌బీ రోడ్డు అస్తవ్యస్థంగా మారడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు, వాహనదారులు జంకుతున్నారు. రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. సంవత్సరం గడుస్తున్నా అధికారులు ఈ రోడ్డు మరమ్మతు పనులు చేయడం లేదు. దీంతో నిత్యం పెద్ద వాహనాలు చిన్న చిన్న వాహనాలు వస్తూ పోతుంటాయి. వర్షానికి గుంతల్లో నీరు చేరి అటువైపు వెళ్తున్న వాహనాలు గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన రోడ్డుపై గుంతలు ఏర్పడినప్పటికీ వాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సిన అధికారులు అందుబాటులో లేకుండా పోయారని వారు పేర్కొంటున్నారు.

## అమరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

నర్మెట, ఆగస్టు4 ప్రభాతవార్త : అమరుల స్ఫూర్తితో కలలు గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిద్దమని సంఘం జిల్లా కార్యదర్శి బాలిన వెంకట మల్లయ్య అన్నారు. గీతం నెల సామాజిక చైతయాత్రను మండల కేంద్రంలో సోమవారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. కార్మికుల సంఘటితం కోసం కామ్రేడ్ ధర్మబిక్షం, తోట మన్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితరులు నాయకత్వంలో టీఎస్పీ సొసైటీల ఏర్పాటు చెట్టుపై గీత కార్మికులకు హక్కు ఎక్స్రేషియా పెన్షన్లను సాధించుకున్నామని తెలిపారు. కార్మికుల సంక్షేమంకోసం రూపాయలు ఐదువేల కోట్లను ప్రభుత్వం కేటాయించాలని, ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపగోని యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్ గొల్లపల్లి మురళి, మండల గౌరవాధ్యక్షుడు గోపగోని శ్రీధర్, గోపగోని స్వామి, సతీష్, ముకుందం రాకేష్, చెక్కిల వెంకటేశ్వర్లు, భాస్కరు, యాదగిరి రాములు, కృష్ణమూర్తి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ ప్రయాణంలో ట్రైన్‌లో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ జనగామ కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు చేస్తూ పార్టీ భవిష్యత్ గురించి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కోసం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాడుతుందని, బీసీ రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందని అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను కలిసిన వారిలో మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్‌తోపాటు జనగామ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :



ప్రజావాణి దరఖాస్తులను ఆయా శాఖలకు చెందిన సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 81 విజ్ఞాపనలు, ఫిర్యాదుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరిగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పోస్టర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త : తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పోస్టర్‌ను ముదిరాజ్ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నీలంమధు ముదిరాజ్‌తో రాష్ట్ర ఇంఛార్జి సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, రంజిత్ ముదిరాజు, విద్యార్థి జేఏసీ నాయకులు లక్ష్మి, ఆంజనేయులు ముదిరాజు, నీలంమధు సోషల్ మీడియా జనగాం జిల్లా ఇంఛార్జి నిమ్మల రాజు, ముదిరాజు అలాగే వివిధ జిల్లా ఇన్చార్జిలు పాల్గొన్నారు. ఈ నెల 12 తేదీన జరిగే తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి అని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రభుత్వ పథకాలపై ప్రజలను అవగాహన పర్చిన నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త



కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ కౌన్సిల్ మెంబర్,మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్‌లు అన్నారు. సోమవారం భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు వివరించారు. ఈ సందర్భంగా భారత రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి,ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు ,డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది. రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం,వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువుసబ్సిడీ, శిలీ విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు ,వీధిలైట్లు ,అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు. అదేవిధంగా దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షి తంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కుతుందని తెలిపారు అదే విధంగా ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్ల పాలించి ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్నది తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు అని 160 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ప్రజలకు నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను,జిల్లా కార్యదర్శి తడుక అశోక్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నర్సంపేటలో పద్మశాలిల సభ్యత్వ నమోదు

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



పట్టణంలో అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట కమిటీ అధ్యక్షులు గాజుల సాంబయ్య , ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. పట్టణంలోని మార్కెండెయ నగర్‌లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించారు. మార్కెండెయ నగర్ కులబాంధవులు సభత్వ నమోదుపై సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో నర్సంపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపడతామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ మాట్లాడుతూ మరిన్ని సభ్యత నమోదుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్, బలభద్ర రవీందర్, పెండం భాస్కర్ , ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, సమ్మయ్య, బంక పరమేష్, తుమ్మ ఏకాంబ్రం, జడల శ్రీను, ఆడెపు రమేష్, మార్త రాజేందర్, గుల్లపెల్లి సుధాకర్ ,వెల్దండి మార్కండేయ, వడిచర్ల సురేష్, బూర చెందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష పుష్పార్చ

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. భూనీల సమేత వెంకటేశ్వర స్వామికి మహా తిరువంజనం కార్యక్రమం అనంతరం అలంకరణ చేసి లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, పొడిచేటి శేషాచార్యులు, ముడుంబై శ్రీకరాచార్యులచే పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎర్ర జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 13వ తారీకు ఉదయం 10 గంటలకు సుదర్శన నరసింహ యాగము లోక కళ్యాణార్థం జరుపుతున్నామని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## మహిళా సమాఖ్య ఏపీఎంగా సుధాకర్

నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య ఏపీఎంగా కందిక సుధాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఏపీఎంగా పనిచేసిన సునిత బదిలీపై వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

నర్సంపేట,ఆగస్టు 4, ప్రభాతవార్త




విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేసి సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించాలని పిడిఎస్యు ఉపాధ్యక్షులు కొమ్ముకా రవి అన్నారు. సోమవారం స్థానిక నర్సంపేట ఎస్సార్ ఒకేషనల్ కాలేజీలో ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంఘిక, సంక్షేమ హాస్టల్లో మోలిక వసతులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వసతిగృహాల డైట్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు.విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వస్తు గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. వార్డెన్లు రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మట్లాడుతూ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో నర్సంపేట ఎమ్మెల్యేదొంతి ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు,బానోతు రాము, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొజ్జ ఐలయ్య, దౌడు భాస్కర్, కార్యదర్శులు పోలేపాక బిక్షపతి, ఎర్నం మోహన్, శివ, నర్సంపేట మండల అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### -బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన గరికపాటి

నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త




గ్రామాలు అభివృద్ధి దిశగా అడుగులు పడాలంటే బిజెపితోనే సాధ్యం అవుతుందని జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అధ్యక్షతన నూతనంగా ఏర్పాటుచేసిన బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గరికపాటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్ల పాలించి గ్రామాలలో ఎలాంటి అభివృద్ధికి తోడ్పడకుండా ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు కాలయాపన చేశారు. మరల కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు అని 160అబద్ధాలు చెప్పి రెండు సంవత్సరాలు కాలవ్యవధిని వృధా చేసి గ్రామాలలో అభివృద్ధి కుంటుపడడానికి కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని ఎద్దేవ చేశారు. రాబోయే స్థానిక జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను సుభిక్షంగా అభివృద్ధి వైపు నడిపించే దిశగా ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర శ్రీను, జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్ది రెడ్డి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

సీజనల్ వ్యాదుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రం అధికారి డా. అర్చన అన్నారు. మండలంలోని నల్లబెల్లి కేజీవీ సోమవారం హెల్త్ క్యాంపును నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీఎస్ డా.నిఖిల, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డా.స్వర్ణలత, డా.భవిత, పిహెచ్ఎన్ కోమల, ఎల్టీ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ కిషన్, ఏఎన్ఎం మాధవి, సుమలత, కే.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

**రేగొండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం తనిఖీ**



*రేగొండ ఆగస్టు 4 ప్రభాతవార్త :*

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర స్టేట్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి వైద్య సిబ్బందికి ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని వైద్య సేవల అమలు, పారిశుద్ధ్య పరిస్థితులు, సిబ్బంది హాజరు, ఔషధాలు లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, అవుట్ పేషెంట్ విభాగాలు, ఇంటర్నల్ వార్డులు, మందుల నిల్వ స్టోర్ ను ఆయన తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య సేవలపై చాలా ఫోకస్ చేస్తుందని తెలిపారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్యశాలలు కీలక భూమిక వహించాలని అన్నారు. పారిశుద్ధం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు తప్పనిసరిగా నిరంతరం కొనసాగాలని అన్నారు. ప్రజల్లో వైద్య సేవలపై నమ్మకం కలిగించేలా సేవలు అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది సేవలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతరం రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమ బిందు, డాక్టర్ విష్ణువర్ధన్, ల్యాబ్ టెక్నీషియన్ పోషాలు, ఫార్మసిస్ట్ సులక్షణ, స్టాఫ్ నర్స్ నిర్మల, రాజేందర్, సూపర్వైజర్ సుధా తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లకు హెల్మెట్ వినియోగంపై అవగాహన



*భూపాలపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త*

జయశంకర్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సదస్సు - భూపాలపల్లిలో ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషంజయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్లకు హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ట్రాఫిక్ ఎస్.ఐ. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఫోటోగ్రాఫర్లు తరచూ వివాహాలు, శుభకార్యాల కోసం బైక్‌లపై విస్తృతంగా ప్రయాణిస్తారని, అలాంటి వేళల్లో హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణకు కీలకం అని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ - "ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైంది. ఫోటోగ్రాఫర్లు బహుళ ఈవెంట్ల కోసం బైక్‌లపై నిరంతరం ప్రయాణిస్తూ ఉంటారు. చిన్న నిరక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. అందుకే ప్రతి ఫోటోగ్రాఫర్ హెల్మెట్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమం ఫోటోగ్రఫీ వృత్తిలో ఉన్నవారిలో భద్రతపై అవగాహన పెంచడం ద్వారా మానవ విలువలకు ప్రాధాన్యతనిచ్చే మంచి మార్గం అని తెలిపారు. అవగాహన కార్యక్రమం ముగింపునకు ముందు, ట్రాఫిక్ అధికారులు హెల్మెట్ వాడకానికి సంబంధించిన సూచనలు, హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు హెల్మెట్ వినియోగం పై కట్టుబాటు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని భూపాలపల్లి మండల ఫోటోగ్రాఫర్ సంఘ అధ్యక్షుడు కారుకూరి సతీష్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి ఖిసన్ డిజిటల్స్ ఖి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు యండి రఫీ, గోపరాజు, రంగు రవి, దిండి సత్యం, కోరే సదానందం, శ్రీనివాస్ మాదాసి శ్రీనివాస్ మమత స్టూడియో శ్రీనివాస్ (ఫోటోగ్రాఫర్) తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టగానేముర్రుపాలు పట్టించాలి

**-6 నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి**

**-మహదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-గొల్లపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

*కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త*

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం గొల్లపల్లి అంగన్‌వాడీ సెంటర్ సూపర్‌వైజర్ వీణ అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి హజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తల్లిపాల ప్రాముఖ్యత గురించి, ముర్రుపాల ప్రాముఖ్యతా గురించి తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టగానేఆరగంట లోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. 6 నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఏ ఇతర ఆహార పదార్థాలు బిడ్డకు పెట్టరాదన్నారు. 6 నెలలు నిండిన వెంటనే అంగన్‌వాడీలో ఇచ్చే బాలామృతం తినిపించాలని వివరించారు. అనంతరం సూపర్‌వైజర్ వీణ తల్లి పాలలో ఉండే పోషకాల గురించి వివరించారు. అనంతరం సెంటర్లో అక్షరాభ్యాసం, అన్నప్రాసనలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జి.సువర్ణ, ఆయా చంద్రమ్మ, తల్లులు పాల్గొన్నారు.



## ముర్రు పాలే బిడ్డకు శ్రీరామ రక్ష

**-అంగన్వాడి కేంద్రం టీచర్ గావిడి సునీత**

*మహదేవపూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త*



తల్లి ముర్రుపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని మహదేవపూర్ 4వ అంగన్వాడి కేంద్రం టీచర్ గావిడి సునీత అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలోని 4వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సునీత మాట్లాడుతూ..బిడ్డ జన్మించిన గంటలోపే తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే జీవితాంతం రక్షణగా ఉంటుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకై ముర్రుపాలను బిడ్డకు పట్టించాలని తెలిపారు. పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు ముర్రు పాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, ప్రేమలత, రమాదేవి, నాశ్రీన్ బేగం, శిరీష, ప్రియాంక, స్రవంతి, లావణ్య పాల్గొన్నారు.




## విద్యార్థినీలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**బాలికల ఆశ్రమ పాఠశాలను**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

*చిట్యాల, ఆగస్టు 4 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గదులను, స్టోర్ రూమ్ , తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం పై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థినిలకు, మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి, ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. కొంతమంది ప్రతిపక్ష పార్టీలు పనిగట్టుకుని పాఠశాలలను సందర్శించి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డా రు. ఆశ్రమ పాఠశాలల్లో నెలకొ న్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ఉపాధ్యాయునీలు , విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

**ఆలయంలో భక్తుల కోలాహలం**

**స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

*గణపురం ఆగస్టు 4 ప్రభాత వార్త*

శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.



# ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించాలి

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా అధనపు రెవెన్యూ కలెక్టర్ అనిల్‌కుమార్‌తో కలసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం రావిరాలకు చెందిన గుండె వెంకన్న తాను వికలాంగుడని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలని కోరారు. గార్ల మండలం బుద్దారం తండాకు చెందిన భూక్య రాందాస్ 2020లో



సీతారామ ప్రాజెక్టు కింద తమ భూములు కోల్పోయామని తమకు ఇంతవరకు డబ్బులు రాలేదని వెంటనే పరిశీలించి డబ్బులు ఇప్పించాలని కోరారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించి 130ధరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికై సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఏ మధుసూదనరాజు, డిహెచ్‌ఎస్ మరియన్న, సురేష్, వీరన్న, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ శిరీష, అధికారులు నర్సింహరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, శ్రీమన్నారాయణ రెడ్డి, హరిప్రసాద్, విజయనిర్మల, రాజేశ్వర్, మదన్‌మోహన్, సురేష్, ఆయా మండలాల సిబ్బంది పాల్గొన్నారు.




## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి హత్య

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు4,ప్రభాతవార్త: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన సోమవారం మున్సిపాలిటి పరిధిలోని లెనిన్‌నగర్‌లో చోటుచేసుకుంది. టౌన్ ఇంచార్జ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం స్థానిక లెనిన్ నగర్‌కు చెందిన తూళ్ల ప్రభాకర్(30) ఆదివారం నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో మోది చంపారన్నారు. హత్యకు సంబందించి సంపతి శ్రీను అనే వ్యక్తిపై అనుమానం ఉందని మృతుని మేనమామ గుట్టయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చస్తున్నామని తెలిపారు.

## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి వివరాలు వెల్లడించారు. సోమవారం ఉదయం 8గంటల సమయంలో ఎస్సై శివ తన సిబ్బందితో నర్సంపేట బైపాస్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో హోండా షైన్ వాహనంపై ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పోలీస్ వారిని చూసి పారిపోతుండగా అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా అతనిది ఆంధ్రప్రదేశ్ రాష్టం రాజమహేంద్రవరం, గోకవరం మండలం ఎస్సిపేటకు చెందిన గొర్రెల చిన్నబాబు అని అతడు గతంలో చేసిన ఆరు దొంగతనాలను ఒప్పుకున్నట్లు తెలిపారు. గతంలో దొంగలించిన డోర్నకల్‌లో దొంగలించిన హోండా షైన్, మహబూబాబాద్‌లోని రామచంద్రాపురంలో 4.5గ్రాముల బంగారం, 8గ్రాముల వెండి, ఆర్టీసీ కాలనీలో 40తులాల వరకు దొంగలించిన వాటి విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని అదేవిదంగా నర్సంపేట, కోదాడలో చేసిన దొంగతనాలను ఒప్పుకోగా అతని నుండి వస్తువులను స్వాదీనపర్చుకొని అతన్ని కోర్టుకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## నిబందనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రిని సీజ్‌చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు4,ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబందనలు పాటించని పట్టణంలోని ఒ ప్రైవేట్ ఆసుపత్రిని సీజ్‌చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుగులోతు బీమానాయక్, తేజావత్ వాసునాయక్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో సీరోలు మండలం బిలియాతండాకు చెందిన బోడ పద్మకు వైద్యం వికటించడంతో మృతిచెందింది. దీంతో పద్మ బందువులు ప్రజాసంఘాలు, కుల సంఘాల నాయకులను పిలిపించి పద్మకు గతంలో అమ్మాయి ఉండడంతో ఆమె భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన చేశామన్నారు. ఈ క్రమంలో మరో ఐదు,ఆరుగురి వైద్యులను పిలిపించుకొని ఆలోచన చేసి బాధిత కుటుంబానికి ఆర్థికంగా సాయం చేస్తామని చెప్పడంతో మృతురాలిని పోస్టుమార్టం చేయకుండా పంపించడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరిగి కులసంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం దారణమన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం వెంటనే ఆ రోజు సీసీ పుటేజిని పరిశీలించి సదరు ప్రైవేట్ వైద్యునిపై చర్యలు తీసుకొని కులసంఘాలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దుచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి బానోత్ రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ వాషింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన

**-కస్తూరిభాలో వైద్య ఆరోగ్య పరీక్షలు**

కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కాటారం గ్రామంలో కాటారం ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకుకస్తూరిబా హాస్టల్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంను సోమవారం నిర్వహించారు. బాలికలకు పర్సనల్ హైజిన్ మీద సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాలికలకు హ్యాండ్ వాష్, వాషింగ్ విధానాన్ని గురించి చెప్పి, హ్యాండ్ వాషింగ్ పిల్లల చేత చేయించారు. భోజనానికి ముందు తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలియజేస్తూ వంటశాలను పరీక్షి ంచారు. స్టోర్ రూము, శానిటేషన్‌ను సందర్శించారు. బాలికలకు ఎల్లప్పుడూ వేడిగా వండిన ఆహార పదార్థాలను ఇవ్వాలని తెలియజేశారు. మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారము, ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కావున బాలికలు ఆటల పట్ల ఆసక్తి చూపించాలన్నారు. వైద్య శిబిరంలో ఎంఎల్ హెచ్‌పి డాక్టర్ గీత, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ శ్యామల, ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నానో యూరియాతో మొక్కల సామర్థ్యాన్ని పెంచవచ్చు


మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు4,ప్రభాతవార్త: నత్రజని పోషకాన్ని అందించే నానో యూరియాతో మొక్కల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మహబూబాబాద్ మండలంలోని సంద్రలగూడెం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నానా యూరియాపై డ్రోన్‌తో పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వెయడం ద్వారా వర్షం పడితే కొట్టుకపోవడం, పోషకాలు ఆవిరవడం జరుగుతుందన్నారు. నత్రజని పోషకంపై పాటుగా నానో యూరియా ద్వారా అందించడం వలన మొక్క ఎదుగుదల, పంట నాణ్యత బాగుంటుందని అన్నారు. డ్రోన్‌తో పిచికారి చేయడం ద్వారా ఖర్చు, సమయాన్ని ఆదా చేసుకోవడమే కాక కూలీల కొరతను అదిగమించవచ్చని, పురుగుమందుల వినియోగ సామర్థ్యాన్ని కూడా పెంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఏఈవో రంజిత్‌కుమార్, డ్రోన్ పైలెట్ కార్తీక్‌కుమార్, రైతులు దుబ్బ వెంకన్న, అప్పిరెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



## అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు

**-ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు4,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయని రాష్ట్ర ఎస్టిసెల్ కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డులో ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తే ప్రతి సంక్షేమ పథకం నిరుపేదలను ఉద్దేశించినదేనని అన్నారు. గత 20ఏళ్లుగా ఇల్లులేని లబ్ధిదారులు ఈ రోజు మంజూరి పత్రాలు అందజేయడంతో వారు రాష్ట్ర ముఖ్యంమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు. వార్డు ఇంచార్స్ సంపంగి రామచంద్రు, మహిళా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్‌కు సన్మానం

కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త

కాటారం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్‌పర్సన్‌గా నియామకమైన పంతకాని తిరుమల-సమ్మయ్యను సోమవారం కాటారం మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కాటారం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, కాటారం వైశ్య సంఘం సెక్రెటరీ బీరెల్లి రమేష్, కోశాధికారి దారం నందకిషోర్, ఎంఎల్ఎన్ మూర్తి, అనంతుల శ్రీనివాస్, బచ్చు ప్రకాష్, కముటాల రవి, అల్లాడి చంద్రమౌళి, బీరెల్లి తిరుమల్, దారం సంతోష్, మద్ది సంపత్, మద్ది శ్రీమాన్, ముక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

తొర్రూరు ఆగస్టు04 ప్రభాతవార్త



ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ పునః ప్రతిష్టాపకార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి లతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూజలు నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు.యంత్ర ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, హవనము, బలిప్రదానము,పూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలన్నారు.అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. నూతన విశ్వాసం, సంకల్పంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని చేపడుతామని ఆకాంక్షి ంచారు. నియోజకవర్గంలోని పాలకుర్తి దేవస్థానం, సన్నూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం, వల్మిడి సీతారామచంద్ర దేవస్థానాలను అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆపబోమని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు తొలి విడతలో కట్టించి ఇస్తున్నామని తెలిపారు. పేదలకు సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు.




## 7న ఉపాధి హామీ సామాజిక తనిఖీ

కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 7న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపీడిఓ అడ్డూరి బాబు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని అన్ని గ్రామాలలో 1.4.2024 నుండి 31.3.2005వరకు జరిగిన వివిధ అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి, గ్రామాలలో జత పరిచిన అనుబంధం ప్రకారం గ్రామసభలు నిర్వహించి తుది నివేదికను సమర్పించుటకు మండల స్థాయి సామాజిక తనిఖీ 'ప్రజావేదిక'ను ఈనెల 7న ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడునని తెలిపారు. కావున కార్యక్రమునకు సకాలంలో హాజరై తనిఖీ ప్రజావేదికను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే ఫుడ్ పాయిజన్

### ఆసుపత్రి ఎదుట బి ఆర్ ఎస్ నాయకుల నిరసన

చిట్యాల, ఆగస్టు 4 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే ఆశ్రమ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతుందని బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రి ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మొగులపల్లి మండలంలోని కోర్కె శాల కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ తో తీవ్ర అస్వస్థతకు గురై చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే, సమాచారం అందుకున్న బి ఆర్ ఎస్ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థినిలను పరామర్శించారు. అనంతరం ఆస్పత్రి ఎదుట కేటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలకు రక్షణ కరువైందని మండిపడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థినీల స్వస్థతకు కారణమైన స్పెషల్ ఆఫీసర్, వంట మనుషులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను అదుపులోకి తీసుకొని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. మాజీ జెడ్పిటి సి గొర్రె సాగర్ , ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, నాయకులు పాండ్రాల వీరాస్వామి , పెరుమాండ్ల రవీందర్,చిలుముల రమణాచారి, కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు మురహరి తిరుపతి, బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్ష డు బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన చిన్నారులు

నెక్కొండ, ఆగష్టు 4, ప్రభాతవార్త




సౌత్ ఇండియా (నేషనల్ లెవల్ ) కరాటే ఛాంపియన్స్ 2025సందేశ్ కరాటే అకాడమీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించగా మండల కేంద్రానికి సంబంధించి విద్యార్థులు శోటోఖాన్ స్టైల్ విభాగంలో ప్రతిభ కనబరిచారు. మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన వారిలో చిన్నారులు కె. ఆశ్వి శ్రీ, జి.ఆదిత్య, విహాన్ ఆదిత్య, వి. దీక్షి త్రెండవ బహుమతి జి. అనిరుద్, బ్రౌన్జ్ మెడల్ ఎం.దీక్షి త్లు సిల్వర్ మెడల్ సాధించారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వీరేందర్ పిల్లలకు చదువుతోపాటు ఫిజికల్ యాక్టివిటీస్ మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను

## ధ్వంసం అవుతున్న విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

నెక్కొండ, ఆగష్టు 4, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ధ్వంసం అవుతున్న విద్యారంగాన్ని పరిరక్షి ంచుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. నెక్కొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉందన్నారు. గురుకులలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో తెలంగాణలో ఫుట్ పాయిజన్ ఐ 48 మంది విద్యార్థులు రాష్ట్రంలో చనిపోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మోలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ ల లో చదువుకునే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అన్నారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ నాయకులు గణేష్, రాజ్ కుమార్, అజయ్, సందీప్ ప్రతిమ ప్రవళిక అంజలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, ఆగష్టు 4, ప్రభాతవార్త

మండలంలోని పతిపాక గ్రామానికి చెందిన లావుడ్య రమేష్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి భూమిపూజా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేదల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కోమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఈదునూరి ప్రభాకర్, పతిపక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వుసిల్లపటి రాజు, పసునూరి

## వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలివైద్యాధికారి కవి

నరసింహుల పేట.... ప్రభాతవార్త4



వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల వైద్యాధికారి కవిత సిబ్బందికి సూచించారు. సోమవారం పల్లె ధావన్ జయపురం బక్క తండలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందును పంపిణీ చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో ఈగలు దోమల వలన అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ వైద్య శిబిరంలో సిబ్బంది వెంకటేశ్వర్లు భీమా నాయక్ ఏఎన్ఎం విజయ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరత తీర్చాలని డిఈఓకు వినతి

నెల్లికుదురు,ఆగష్టు 4,ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్స్ కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రవీందర్ రెడ్డిని కలసి నైనాల ప్రభుత్వ పాఠశాల స్థితిగతులను వివరించారు.ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. పాఠశాలలో 109 మంది విద్యార్థులకు గాను ఐదుగురు ఉపాధ్యాయులే ఉండడంతో విద్యాబోధన కష్టంగా మారి, విద్యార్థులకు సరైన విద్యను అందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి పాఠశాల విద్యాభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి త్వరలోనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అంగన్వాడీల్లో తల్లిపాల వారోత్సవాల సందడి

*గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త*

మండలంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందడి నెలకొంది. తల్లి పాల ప్రాధాన్యతను వివరిస్తూ ఆయా అంగన్వాడీ కేంద్రాల లబ్దిదారులగా ఉన్న గర్భిణీలు, బాలింతలకు అవగాహన కలిగిస్తున్నారు. తీసుకోవాల్సి పోషకాహారం గురించి ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరిస్తున్నారు. గ్రామపంచాయతీల వారీగా కొన్ని చోట్ల, అంగన్వాడీ కేంద్రాల వారీగా కొన్ని చోట్ల ఈ తల్లిపాల వారోత్సవాల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణను గత కొన్ని సంవత్సరాలుగా ఐసిడిఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈమేరకు గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గూడూరు మండలంలోని గూడూరు, బొద్దుగొండ, వెంగంపేట గ్రామపంచాయతీల పరిధిలో, పొనుగోడు శివారు భూక్యదేవీతండాలో ఈ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చంద్రుగూడెం-1 అంగన్వాడీ కేంద్రంలో, బొద్దుగొండ గ్రామపంచాయతి పరిధిలోని బొద్దుగొండ, కొల్లాపురం, ఎర్రకుంటతండా, జగన్నాయకులగూడెం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో



బొద్దుగొండ రైతువవేదిక భవనంలో, వెంగంపేట గ్రామపంచాయతి పరిధిలోని వెంగంపేట, పాల్త్యాతండా అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో వెంగంపేట కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువులకు అందించే తల్లి పాల ప్రాధాన్యత, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిర బలవర్థక ఆహారపు అవసరాలను వివరించారు. గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సంబంధిత సూపర్‌వైజర్లు ఆయా అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, హెల్పర్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

*గంగారం ఆగస్టు*



సోమవారం రోజున గంగారం మండల కేంద్రంలో తుడుందెబ్బ, ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో ఆగస్టు నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడం గూర్చి చర్చించారు ఆగస్టు తొమ్మిది శనివారం రోజున అన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది కాబట్టి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు, దొర పటేల్, యువత, పిసా కమిటీ సభ్యులు, మండలం లోని ఉపాద్యాయులు, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్, బాజాపా, న్యూ డెమోక్రసి, ప్రజపందా పార్టీల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, గంగారం మండల అధ్యక్షుడు పెనుక వెంకన్న, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకుడు ముడిగా రామచందర్, ఏ ఈ డబ్లు సి ఈ గంగారం మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్, సువర్నపాక పాపారావు, చుంచ మహేందర్, ఇర్ప సూరయ్య, ఈసం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్వింటన్నర నల్లబెల్లం పట్టివేత ముగ్గురిపై కేసు-వాహనాలు సీజ్

*గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త*



గూడూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండల అర్పణపల్లి గ్రామ శివారులో రెండు వాహనాలపై అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటిక, గుడుంబాను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్పణపల్లి గ్రామ శివారులో రూట్‌వాచ్ నిర్వహిస్తున్న క్రమంలో క్వింటన్న బెల్లం, ఎనిమిది క్వింటాళ్ల పటిక, 20 లీటర్ల నాటు సారాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వీటిని తరలిస్తున్న మహీంద్రా బొలెరో వాహనం, ఒక మోటారుసైకిల్‌ను స్వాధీనం చేసుకొని గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. బెల్లం, పటిక, గుడుంబా అక్రమ రవాణాకు భాధ్యులైన కేసముద్రం మండలం భవానీగడ్డతండాకు చెందిన నునావత్ రాములు, సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం మావినెల్లితండాకు చెందిన రాథోడ్ రమేష్‌లతో పాటు మరో మైనర్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజేశ్వరి, హెచ్‌సి బుచ్చయ్య, పిసిలు సుధాకర్, నరేష్, బాలకృష్ణ, నందకిషోర్, గద్దర్, సాయిరాం, అభిలాష్, యుగంధర్‌లు పాల్గొన్నారని సిఐ తెలిపారు. గుడుంబా తయారు చేసేందుకు ఉపయోగించే ముడి పదార్థాలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ అన్నారు.

## వార్డెన్‌పై దాడి పట్ల నిరసన

*గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో డిప్యూటి వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బాలాజీపై అందులో చదువుకుంటున్న ఓ విద్యార్థి బంధువులు భౌతికదాడికి పాల్పడడాన్ని మండలానికి చెందిన ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈమేరకు సోమవారం పిజిహెచ్‌ఎంల సంఘం, టిడబ్ల్యుటియు, ఎటిఎఫ్, టిపిటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్, డిటిఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సిగిరెట్ కాలుస్తున్నాడని విద్యార్థిని మందలించినందుకు అతని బంధువులు దాడికి దిగడం దారుణమని, ఇలాంటి సంఘటనల వల్ల సమాజంలో ఉపాధ్యాయులకు గౌరవం, రక్షణ కరవైందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పులుసం శ్రీనివాస్, ఈసం సురేందర్‌రావు, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రమేష్, చందా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కేసముద్రం, ఆగస్టు 4, ప్రభాతవా*



నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ అన్నారు. మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో సోమవారం రాత్రి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్ ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని,అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయి గుడుంబా డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ,సైబర్ నేరాలు బాల్య వివాహాలు మూఢనమ్మకాలు రోడ్డు భద్రత నిబంధనలు పోలీస్ చట్టాల గురించి వివరించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి మీకు లోన్స్ ఇస్తామని తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు వస్తాయని అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారు కాబట్టి అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనుమానం ఉన్నట్లయితే డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఎవరైనా గుట్కాలు గంజాయి అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని కోరారు. చీ

# యుఎస్‌పిఎస్ ధర్నాలకు తరలిరావాలి

*గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా, రాష్ట్రస్థాయి మహాధర్నా కార్యక్రమాలకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం మండలశాఖ ప్రతినిధులు కోరారు. ఈమేరకు గూడూరులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ధర్నా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుఎస్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 5న జిల్లా కేంద్రంలో అదేవిధంగా ఈనెల 23న రాష్ట్రస్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసును రూపొందించి డిప్యుటీ డిఇఓ, ఎమ్మీఓ వంటి పోస్టులకు శాశ్వత పద్దతిలో నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలు, పిఆర్సీ వెంటనే విడుదల చేయాలని, ఎస్ఎలకు జెఎల్ పదోన్నతుల్లో 40శాతం వాటాను పునరుద్దరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి శ్రీనివాస్, ఆదినారాయణ, ఎం వెంకన్న, టి వెంకటేశ్వర్‌రావు, పి శ్రీనివాస్, హరిశంకర్, రమణ, సదాశివ, సురేందర్, ప్రమీల, సంధ్యారాణి, యాకలక్ష్మి పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

*గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త*

ఈనెల 9న అన్ని ఆదివాసీ గూడాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ కోరారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రతి గూడెంలో ఆరోజు ఆకుపచ్చ జెండాలను ఎగురవేయాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఏజెన్సీ చట్టాలను సంపూర్ణంగా అమలు చేసే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్వహించుకునే ఆదివాసీ దినోత్సవంలో ఆయా ఆదివాసీ గూడాలకు చెందిన ఆదివాసీ దొర, పటేల్, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, జెఎసి నాయకుడు ముఖర్జీ, బాలయ్య, రమేష్, శ్రీను, కృష్ణ, వీరస్వామి పాల్గొన్నారు..

## తెలంగాణ ఆర్టీసీ లాభాలల్లో ఉంది

### కార్మికలకు 2021 వేతన సవరణ 39 శాతం

### ఇవ్వాలిఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

*ఆగస్టు 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

టీ జి ఎస్ ఆర్ టి సి ఉద్యోగులకు 2021 నుండి వేతన సవరణ అమలు 5 సంవత్సరాలు దాటినా నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని ఎంప్లాయిాస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులు చాలిచాలని అతి తక్కువ జీతాలతో తమ కుటుంబాలను పోషించలేక ప్రతి నెల అప్పులు చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని,ఇంత ఇబ్బందులు ఉన్నప్పటికి ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి నిద్ర ఆహారాలు మాని ఆహర్నిశలు కస్టపడి పని చేస్తున్నారు,ఆర్టీసీ కార్మికులచే యాజమాన్యం నిత్యం గొడ్డు చాకిరీ చేపిస్తు వారికి ఇవ్వాల్సిన ఆర్థిక పరమైన అంశాలను పరిష్కరించకుండ ఏండ్ల తరబడి పెండింగ్ లో పెట్టిన ఘనత ఆర్టీసీ యాజమాన్యానికే దక్కుతుందని విమర్శించారు.

## ఇంచార్జి ఎంపిడిఓగా ఎంపిఓ

*గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త*

అనారోగ్య కారణాల నేపథ్యంలో గూడూరు ఎంపిడిఓ వీరస్వామి సెలవుపై వెళ్లడంతో ఎంపిఓ ఎ సత్యనారాయణ ఇంచార్జి ఎంపిడిఓగా భాధ్యతలు చేపట్టారు. కొద్దిరోజులగా అనారోగ్య సమస్యతో భాధపడుతున్న ఎంపిడిఓ వీరస్వామి చికిత్స నిమిత్తం సోమవారం నుండి పది రోజుల పాటు సెలవుపెట్టి వెళ్లినట్లు తెలిసింది. ఈక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపిడిఓగా పూర్తి అదనపు భాధ్యతలు చేపట్టినట్లు తెలిసింది.

## అన్యాయంగా కేసులు పెడితే సహించేది లేదు..

**-మోహన్ రెడ్డి కేసు విషయంలో కాఫీ పేస్ట్ తప్పదు..!**

**-రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే...**

**-కాంగ్రెసోళ్లు, అధికారులు గుర్తుంచుకొని తీరాలే..**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాళేశ్వరం, ఆగస్టు 4, ప్రభాతవార్త



అన్యాయంగా కేసులు పెడితే సహించేది లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాళేశ్వరం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డిపై అన్యాయంగా కేసులో ఇరికించారని పుట్ట మధు గుర్తు చేశారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని కానీ అప్పుడు పేర్లు చేంజ్ అవుతాయని, ఇదే కేసు అదే మాదిరిగా కేసులు కాకా తప్పదని హెచ్చరించారు. కాఫీ పేస్టులు మాత్రం తప్పవని హెచ్చరించారు. కాంగ్రెసోళ్లు, అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నాము కదా అని ఎన్ని కేసులు పెట్టినా అంతకు రెట్టింపు ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారులు ఉన్నారనే విషయం మర్చిపోవద్దని హితవు పలికారు.

## నేడు ప్లాంటేషన్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ విశ్వవిద్యాలయ అవెన్యూ ప్లాంటేషన్, జాతీయ సేవాపథకం అధ్వర్యంలో ఈనెల 5న మంగళవారం ఉదయం 10గంటలకు, విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణం లో ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## ఈనెల 6న స్మారక ఉపన్యాస కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ కే. జయశంకర్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్వర్యంలో ఈనెల 6న బుధవారం 11గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో, 13వ స్మారక ఉపన్యాస కార్యక్రమ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమం లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య డి.నరసింహా రెడ్డి స్మారక ఉపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారని అయన అ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## ఈనెల 6న జయశంకర్ జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ బిసెల్ సంచాలకులు అధ్వర్యం లో డాక్టర్ కే. జయశంకర్ జయంతి" సందర్భంగా ఈనెల 6న బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరుగుతుంది అని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పాల్గొంటారని అ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## పల్లెలు అభివృద్ధిచేయడమే ముఖ్య లక్ష్యం

చిల్పూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామపంచాయతీ చుట్టూ ఉన్న పల్లెలు అభివృద్ధి చెయ్యడం మే ముఖ్యలక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశాలమేరకు మల్కాపూర్ గ్రామం నుండి అమ్మెట్ పల్లె, కొత్తపల్లె కి వెళ్లే రోడ్ ను బి.టి,రోడ్‌గా నిర్మాణం చేయుటకు సర్వే చేసి ఎస్టిమేట్స్ తయారు చేయడానికి విచ్చేసిన ఐటిడిఏ, ఇంజినీర్ కే రోడ్ పై పలుబ్రిడ్జిల నిర్మాణాలు చేయాలనీ గ్రామ సభ్యులు కోరుకున్నారు. కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, పశుల వెంకటేష్, దామెర లింగస్వామి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో పారదర్శకత పాటించాలి

**రైతులు అవసరం మేరకే ఎరువులు తీసుకోవాలి**

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**రేగొండ పిఎసిఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

రేగొండ ఆగస్టు 4 ప్రభాతవార్త :



ఎరువుల సరఫరా లో పారదర్శకత పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, ఎరువుల నిల్వలు, కొనుగోలు రసీదుల పుస్తకాలను పరిశీలించారు. ఎరువుల సరఫరా, పంపిణీపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు ఎరువులు అందించడంతో పాటు పాస్ పుస్తకాలు లేని రైతులకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకొని ఎరువులు తీసుకునే అవకాశాన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో ఎరువుల సరఫరా సజావుగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ అవసరాల మేరకే ఎరువులు తీసుకోవాలని ఆయన సూచించారు. దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని, అక్రమాలను సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దార్ శ్వేత రావు, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ సిబ్బంది ఉన్నారు.

# విద్యారంగానికి అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్న ప్రభుత్వం

**- నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాముఖ్యత ఇస్తుందని ఇప్పుడు మన మొట్ట మొదటి ప్రాధాన్యత విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ్ డిఈవో పింకేష్‌కుమార్‌లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్‌ఘనపూర్ సోమవారం నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు, నిర్వహణ, పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ఏర్పాటు చేయాల్సిన వసతులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో తప్పనిసరిగా సీసీకెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జఫర్‌గడ్, స్టేషన్‌ఘనపూర్ కేజీబీవి, మోడల్ స్కూల్స్ కి అప్రోచ్ రోడ్లను నిర్మాణం చేయాలన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను వెంటనే వేరే భవనానికి మార్చాలని, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వాటర్ హీటర్స్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్నిరెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో హైమాస్ లైట్లు ఏర్పాట్లు, విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలన్నారు. వంట గదులను శుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన కూరగాయలు, కోడిగుడ్లు, పప్పులు సరఫరా చేసుకోవాలని తెలిపారు. ఎక్కడా కూడా అవాంఛనీ సంఘటనలు జరగకుండా, సీజనల్ వ్యాధులపట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఏఒక్క విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ ఉండాలని, విద్యార్థులకు మంచి ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలని, ప్రిన్సిపాల్స్ అందరూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలో సమస్యల పరిష్కారానికి త్రీమూడు నెలలకోసారి సమావేశం నిర్వహించుకుందామని ఎమ్మెల్యే కడియం తెలిపారు. సమావేశంలో హన్మకొండ జిల్లా డిఈవో వాసంతి, ఎంఈవోలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి

**జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం**

**వివిధ విభాగాలకు సంబంధించి 109 దరఖాస్తుల స్వీకరణ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జీ డబ్ల్యు ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అట్టి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరిస్తూ వినతులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా....... 1.ఇంజనీరింగ్....222.హెల్త్ !! సానిటేషన్..... 093.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...124.టౌన్ ప్లానింగ్...525.మంచినీటి సరఫరా.......07 6.హార్టికల్చర్........017. ఎలక్ట్రికల్.....06 మొత్తం = 109

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్ వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.